ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనంతపురం
జిల్లా వార్తలు
బుధవారం 27 ఆగస్టు 2025
ఉష్ణోగ్రత మంగళవారం గరిష్ఠం : 35.0 కనిష్ఠం : 24.0

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల	:9985411608
తాడిపత్రి,	: 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ,	: 9985411657,
కళ్యాణదుర్గం,	:9701120019,
రాయదుర్గం,	: 9000406723,

ఏసీఎమ్: 9985411154

రేపే సర్టిఫికెట్ల పరిశీలన

- వెరిఫికేషన్‌కు పీవీకేకే కాలేజీలో ఏర్పాట్లు (6లో..)

28 నుంచి కానిస్టేబుల్ అభ్యర్థులకు వైద్య పరీక్షలు

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఎస్పీ జగదీష్ మంగళవారం తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సందర్భంగా సోమవారం అటెస్టేషన్ ఫామ్స్ తీసుకుని, తిరిగి ఇచ్చిన వారికి వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సందర్భంగా 6, 7, 8 కౌంటర్లలో హాజరైన వారు 28వ తేదీ, 1, 2, 9 కౌంటర్లలో హాజరైన వారు 29వ తేదీ, 3, 4, 5, 10 కౌంటర్లలో హాజరైన వారు 30వ తేదీ రావాలని సూచించారు. వైద్య పరీక్షల నిమిత్తం అభ్యర్థులు మెడికల్ బోర్డు ఫీజు రూ.500 వెంట తెచ్చుకుని, ఆసుపత్రిలో చెల్లించాలని సూచించారు. ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లా సర్వజన ఆసుపత్రిలో వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు.





అనంతపురం నగరంలోని పాతూరులో పూజాసామగ్రి కొనుగోలు చేస్తున్న జనం

తొలిపూజకు వేళాయె..

నేడు వినాయక చవితి

అనంతపురం టౌన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): చవితి వేడుకలకు జిల్లా ముస్తాబైంది. గణనాథుడిని కొలువుదీర్చే మండపాలను మంగళవారానికే సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల్లో సినిమా తరహాలో భారీ సెట్టింగులతో గణేష్‌చతుర్థి వేడుకలకు ఏర్పాట్లను చేశారు. పండుగ నేపథ్యంలో విగ్రహాలు, పూజాసామగ్రి కొనుగోళ్లతో మార్కెట్‌లు కిక్కిరిశాయి. దీంతో నగరం, పట్టణాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పండుగ నేపథ్యంలో పూల ధరలకు రెక్కలొచ్చాయి. సాధారణ రోజుల్లో కిలో రూ.50కి లభించే బంతిపూలు సైతం ఏకంగా రూ.150లకుపైగా పలికాయి.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

- కలెక్టర్ వినోద్‌కుమార్



మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి పర్వదినాన మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రామ్‌నగర్‌లోని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం పర్యావరణ హిత వినాయక చవితిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణపయ్య విగ్రహాలను మాత్రమే వినియోగించాలని కోరారు. సుమారు 3వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు కాలుష్య నియంత్రణ మండలి ఈఈ మునిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ ఏఈ కృష్ణారెడ్డి, నేషనల్ గ్రీన్‌కోర్ కోఆర్డినేటర్ ఆనంద భాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ శుభాకాంక్షలు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ వినోద్‌కుమార్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ హితంగా పండుగ చేసుకోవాలని సూచించారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

అందరికీ న్యాయం

- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత గౌరవం
- క్రమశిక్షణతో మెలగాలి.. 2029లో గెలుపే లక్ష్యం
- త్రీమెన్ కమిటీ సభ్యులు రవినాయుడు, బాలవీరాంజనేయులు, అమర్‌నాథ్ రెడ్డి

6

ఎంబీబీఎస్ ప్రవేశాలు ప్రారంభం

తొలిరోజు 54 మందికి సీట్ల కేటాయింపు

బార్ లైసెన్స్ దరఖాస్తు గడువు పెంపు

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): బార్ లైసెన్సు కోసం దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 29వ తేదీ వరకూ పొడిగించింది. 2025-26 బార్ పాలసీ ప్రకారం దరఖాస్తు గడువు ఈనెల 26వ తేదీతో ముగిసింది. కానీ ప్రభుత్వం 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ అవకాశం ఇచ్చింది. 30వ తేదీ ఉదయం 8 గంటలకు లాటరీ డ్రా తీస్తారు. అదే రోజు బార్లు దక్కించుకున్న వారి వివరాలను ప్రకటిస్తారు. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ నిషాంత్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.



టీడీపీ అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

వేదికపై ఎంపీ అంబికా, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, గుమ్మనూరు, అమిలినేని, శ్రావణి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తదితరులు



హాజరైన నేతలు

అందరికీ న్యాయం

పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత గౌరవం

క్రమశిక్షణతో మెలగాలి

2029లో గెలుపే లక్ష్యం కావాలి

త్రీమెన్ కమిటీ సభ్యులు రవినాయుడు, బాలవీరాంజనేయులు, అమర్‌నాథ్ రెడ్డి

30 ఏళ్లవారు ఓపికతో ఉంటే.. మూడేళ్ల కిందటోళ్లు ఆరాటం

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి కష్టకాలంలో శ్రమించిన వారికి సముచిత గౌరవం ఉంటుందనీ, అన్ని కులాలు, నియోజకవర్గాలకు పార్టీ పదవుల్లో సమన్యాయం జరుగుతుందని పార్టీ పరిశీలకులు, త్రీమెన్ కమిటీ సభ్యులు రవినాయుడు, డోలా బాలవీరాంజనేయులు, అమర్‌నాథ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ దృష్టి పెట్టారని తెలిపారు. పార్టీ పదవులు ఆశించే హక్కు అందరికీ ఉందనీ, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అందరికీ పార్టీ అధిష్టానం న్యాయం చేస్తుందన్నారు. 30 ఏళ్ల కిందట వచ్చిన వారు ఓపికతో ఉంటే.. మూడేళ్ల కిందట వచ్చిన వారికి ఆరాటం ఎక్కువైందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ 70 శాతం పదువులు ఇచ్చారన్నారు. అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం టీడీపీ అనంతపురం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. త్రిసభ్య సమిటీ సభ్యులు రాష్ట్ర సామాజిక, వికలాంగులు, పౌర సంక్షేమం, సచివాలయ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు,



ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ముందుగా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇవి ప్రపోజల్స్ మాత్రమేననీ, పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ పదవుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

మూడేళ్ల కిందట వచ్చినోళ్ల ఆరాటం

● పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి

నేను ఈ స్థాయికి రావడానికి 30 ఏళ్లు పట్టింది. నాతోపాటు ఇక్కడే ఉన్న అమర్‌నాథ్‌రెడ్డి కూడా సర్పంచ్ స్థాయి నుంచి వచ్చారు. 30 ఏళ్ల కిందట వచ్చిన వాళ్లు ఓపికతో ఉంటే.. మూడేళ్ల కిందట వచ్చిన వారు ఆరాట పడుతున్నారు. ప్రతిపక్షంలో 5 ఏళ్లు కష్టపడిన వారిని పార్టీ అధిష్టానం తప్పక గుర్తిస్తుంది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎవ్వరినీ మరచిపోలేదు. ఒకవైపు 10 లక్షల కోట్ల అప్పులు, జీతాలకే సరిపోయే ఆదాయం వచ్చే పరిస్థితులున్నా.. సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందించేందుకు సీఎం చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తున్నారు. 16 వేల పైచిలుకు టీచర్ పోస్టులు, 64 లక్షల మందికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేశారు. అనంతపురంలో సైతం వచ్చే మూడు, నాలుగేళ్లలో అన్ని ప్రాజక్టులు పూర్తయ్యేలా చూస్తాం. వచ్చేనెల 6న అనంతపురంలో నిర్వహించే 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' బహిరంగ సభకు సుమారు 2.50 లక్షల మందిని కలిపేలా ప్రణాళిక ఉంది. విజయవంతం చేసేందుకు అందరూ కలిసి అడుగేయాలి.

కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్రగౌడ్, ఉన్నం హనుమంతరాయచౌదరి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, లింగాయత్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, జేఎల్ మురళి, దేవళ్ల మురళి, జయరాంనాయడు, గంపన్న, జిల్లా నాయకులు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

జిల్లాకు చాలా చేయాలనే యోచనలో పార్టీ



అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పార్టీ సైతం జిల్లాకు చాలా చేయాలనే చేస్తోంది. ఎవరికైనా పార్టీ పదవులు ఆశించే అర్హత ఉంది. తాము పార్టీని ఏ విధంగా ఉపయోగపడతామో...ఎంత మేరకు అర్హులమో కూడా బేరీజు వేసుకోవాలి. అర్హులందరికీ అనుబంధ, జిల్లా, రాష్ట్ర కమిటీల్లో న్యాయం జరిగేలా, సముచిత స్థానం దక్కేలా చూస్తాం. కష్టకాలంలో కష్టపడిన వారికి, పోరాడిన వాళ్లను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ గుర్తించి, తప్పక న్యాయం చేస్తారు.

- రవినాయుడు, శాప్ ఛైర్మన్

సమాన అవకాశాలు



పార్టీ పదవుల్లో అన్ని నియోజకవర్గాల నాయకులకు సమాన అవకాశాలు ఉంటాయి. సమాన ప్రాతినిధ్యం లభిస్తుంది. శ్రేణులను కుటుంబ సభ్యులుగా చూసే ఏకైక పార్టీ టీడీపీ. పార్టీ సంస్థాగత పటిష్టతపై అధిష్టానం దృష్టి పెట్టింది. అందరూ సహకరించాలి. 2029లో మళ్లీ అధికారం చేపట్టేలా శ్రేణులు కృషి చేయాలి.

- డోలా బాల వీరాంజనేయులు, మంత్రి

పారదర్శకంగా ఎన్నికలు



పార్టీలో పారదర్శకంగా ఎన్నికలు ఉంటాయి. పదవుల పంపకాల్లో అందరికీ అవకాశాలు కల్పించేలా టీడీపీ అధిష్టానం అడుగేస్తోంది. మీ విన్నపాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు టీడీపీ కోసం పోరాడి ఇబ్బందులు పడిన వారికి తప్పకుండా అవకాశాలు వస్తాయి. **- అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే, పరిశీలకుడు**

రేపే సర్టిఫికెట్ల పరిశీలన

● పీవీకేకే కాలేజీలో ఏర్పాట్లు

● ఎంపిక జాబితాలో ఉన్న అభ్యర్థులకు కాల్ లెటర్లు

అనంతపురం విద్య, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 నియామకాలకు సర్కారు వేగంగా అడుగులు వేస్తోంది. డీఎస్సీ సెలెక్షన్ లిస్టు విడుదల ఆలస్యం కావడంతో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన మూడు రోజులు వాయిదా పడింది. ఎంపిక జాబితా సిద్ధం కావడంతో ఈనెల 28న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు రాష్ట్రశాఖ నుంచి జాయింట్ డైరెక్టరు సుబ్బారావును స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి, ఇక్కడకు పంపించారు. సర్టిఫికెట్ల పరిశీలనకు అనంతపురం శివారు, ఆలమూరు రోడ్డులోగల పీవీకేకే ఎంబీఏ కళాశాలలో ఏర్పాట్లు చేశారు. కాల్‌లెటర్లు వచ్చిన అభ్యర్థులందరూ గురువారం ఉదయం 9గంటలకు వెరిఫికేషన్ నిర్వహిస్తున్న పీవీకేకే కాలేజ్‌కు హాజరు కావాలని డీఈఓ ప్రసాద్‌బాబు మంగళవారం వెల్లడించారు.

19కి చేరిన కమిటీలు

ఉమ్మడి జిల్లాలో కలిపి 807 టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించడానికి 16కమిటీల(ముగ్గురు సభ్యులతో)ను ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీకి 50మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బాధ్యతలు అప్పగించాలని భావించారు. అయితే మోడల్‌స్కూల్స్‌కు సంబంధించిన పీజీటీ, టీజీటీ జోనల్ పోస్టులకు ఎవరైన జిల్లా అభ్యర్థులు ఎంపికై ఉన్నా ఇక్కడే వారి సర్టిఫికెట్లను పరిశీలించాలని రాష్ట్రశాఖ ఆదేశించింది. ఈనేపథ్యంలో పరిశీలనకు అదనంగా మరో మూడు కమిటీలను ఏర్పాటు చేసినట్లు డీఈఓ తెలిపారు. ఈ ప్రక్రియపై విద్యాశాఖ అధికారులు, కమిటీలతోపాటు ఇతర లైన్ డిపార్టుమెంట్లతో కలెక్టరు వినోద్‌కుమార్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూతోపాటు వైద్యులు కూడా పరిశీలనకు హాజరుకావాలని ఆదేశించారు. బోగస్‌లకు అవకాశం లేకుండా పరిశీలన జరగాలని, పొరపాట్లు బయటపడితే అందుకు బాధ్యులైన వారిపై కఠినచర్యలు ఉంటాయని కలెక్టరు హెచ్చరించారు.



పీవీకేకే కాలేజీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేడీ సుబ్బారెడ్డి, డీఈఓ ప్రసాద్‌బాబు తదితరులు

మేనేజ్‌మెంట్ల వారీగా టీచర్ పోస్టుల వివరాలు ఇలా..

సబ్జెక్టు	జడ్పీ మేనేజ్‌మెంట్	గవర్నమెంట్	మున్సిపాలిటీలు
ఎస్‌ఏ,తెలుగు	12	14	02
ఎస్ఏ ఉర్దూ	08	01	00
ఎస్ఏ హిందీ	23	03	02
ఎస్ఏ ఇంగ్లీష్	80	19	04
ఎస్ఏ గణితం	33	07	03
ఎస్ఏ ఫిజిక్స్	50	12	04
ఎస్ఏ బయాలజీ	54	16	0
ఎస్ఏ సోషియల్	98	08	04
సోషియల్ ఉర్దూ	00	01	00
ఎస్ఏ పీడీ	135	08	02
ఎస్‌జీటీ తెలుగు	41	09	97
ఎస్‌జీటీకన్నడ	07	00	00
ఎస్‌జీటీ ఉర్దూ	23	00	00

ఈ సర్టిఫికెట్లు తప్పనిసరి

- అభ్యర్థుల విద్యార్హత ఒరిజనల్ సర్టిఫికెట్లు
- ఇటీవల జారీచేసిన కుల ధ్రువీకరణపత్రం
- కాల్‌లెటర్‌లో సూచించిన మేరకు ఇతర సర్టిఫికెట్లు
- గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన మూడుసెట్ల జిరాక్స్ కాపీలు
- కొత్తగా తీసుకున్న ఐదుపాస్ పోర్టు సైజ్ ఫొటోలు
- కాల్‌లెటర్లు వచ్చిన అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయం, వేదికకు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. హాజరు కాకపోయినా,సర్టిఫికెట్లలో తేడాలొచ్చినా అభ్యర్థిత్వం రద్దు చేయబడుతుంది. అలాంటి సమయంలో తదుపరి మెరిట్ జాబితాలో ఉన్న మరో అభ్యర్థికి అవకాశం కల్పించి వెరిఫికేషన్‌కు పిలుస్తారు.
- అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిపికేషన్‌కు హాజరవ్వడాని కంటే ముందే సంబంధిత సర్టిఫికెట్లను వారి వ్యక్తిగత మెగా డీఎస్సీ-2025 లాగిన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

అర్హుల అవస్థలు

రీ వెరిఫికేషన్‌తో అర్హులకు అన్యాయం

● పింఛన్లు అందక దివ్యాంగుల లబోదిబో

● గత పాలకుల అక్రమాలతో ఇబ్బందులు

అనంతపురం వైద్యం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): 'తమ వారికి' మేలు చేయడానికి గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ప్రస్తుతం అర్హులకు అవస్థలు తెచ్చిపెట్టింది. తమ పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు వైసీపీ నాయకులు సదరం సర్టిఫికెట్లను అడ్డం పెట్టుకున్నారు. స్లాట్ బుకింగ్, సదరం క్యాంప్ హాజరు, వికలత్వ పర్సంటేజ్ అన్నీ సజావుగా జరిగిపోయేలా గతంలో అధికారులను ఆదేశించారు. దీంతో అవయవాలన్నీ బాగున్న వారు కూడా సదరం సర్టిఫికెట్లను పొందారు. వీరికి వెంటనే పింఛన్లు మంజూరు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పింఛన్ సొమ్ము భారీగా పెరగడంతో అనర్హుల ఏరివేతకు చర్యలు తీసుకుంది. సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్‌ను ప్రారంభించింది. ఈ ఏరివేతలో కొందరు అర్హులైన దివ్యాంగుల పింఛన్‌ను కూడా ఆపేశారు. దీంతో వారు గత పాలకులు చేసిన పాపం తమకు శాపమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన విభిన్న ప్రతాభావంతుల సంక్షేమ శాఖ, డీఆర్‌డీఏ, డీసీహెచ్‌ఎస్, జీజీహెచ్‌ఎస్ ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు.



ఆందోళన చేస్తున్న దివ్యాంగులు, సంఘాల నాయకులు

శాఖల సమన్వయలోపం

విభిన్న ప్రతాభావంతుల సంక్షేమ శాఖ, డీఆర్‌డీఏ, డీసీహెచ్‌ఎస్, జీజీహెచ్‌ఎస్ ఉన్నతాధికారుల సమన్వయలోపం వల్ల తమకు తీరని అన్యాయం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలంటే ఆయ శాఖల పర్యవేక్షణలో పరిశీలన ప్రక్రియను చేపట్టాలన్నారు. సదరం స్లాట్ బుకింగ్, వికలత్వశాతం పరిశీలన క్యాంప్ డీసీఎహెచ్‌ఎస్ అధికారులు పర్యవేక్షణలో సాగుతోంది. డీఆర్‌డీఏ అధికారులు క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సదరం క్యాంప్‌ను నిర్వహిస్తున్నారు. సంక్షేమ అంశాలను డిజేబుల్ శాఖ పర్యవేక్షిస్తుంది. ఈ నాలుగు శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్ల రీవెరిఫికేషన్ ప్రక్రియ పక్కదారి పట్టిందని బాధితులు మండిపడుతున్నారు.

రూ.లక్షల్లో వ్యాపారం

రీ వెరిఫికేషన్ ప్రక్రియ దళారులకు వరంగా మారింది. డీఆర్‌డీఏ, జీజీహెచ్, డీసీహెచ్‌ఎస్ పరిధిలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, సిబ్బంది జేబులు నింపుకుంటున్నారని దివ్యాంగ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అనర్హులకు వికలత్వ శాతం ఎక్కువగా చేపిస్తామని చెప్పి పాల్పడుతున్నారని మండిపడుతున్నాయి. సచివాలయం నుంచి నోటీసు అందుకున్న అనర్హులు రీవెరిఫికేషన్ క్యాంప్‌కు ఎలా వెళ్లాలి, క్యాంపులో డాక్టర్లుగా ఎవరుండాలి. దరఖాస్తులు తీసుకోవడం నుంచి భర్తీ చేసేంత వరకు ఏఏ సిబ్బంది పనిచేయాలి. తదితర రీవెరిఫికేషన్ ప్రక్రియ మొత్తం ముందుగా ప్లానింగ్ చేస్తారు. ఆ మేరకు అనర్హులకు వెరిఫికేషన్ చేసి వికలత్వం ఉన్నట్లు పర్సెంటేజీలు వేస్తున్నారని దివ్యాంగ వర్గాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి.

మాకు అన్యాయం చేశారు



రీవెరిఫికేషన్ పేరుతో అర్హులమైన మాకు అధికారులు అన్యాయం చేశారు. వికలత్వంతో నేను ఎంత బాధపడుతున్నానో ఎదుటివారికి స్పష్టంగా కనిస్తున్నా అధికారులకు కనిపించకపోవడం అన్యాయం. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలి.

-రమణ, బూదగవి, ఉరవకొండ మండలం

నలుగురు చేయి పట్టాల్సిందే



నలుగురు చేయపట్టనిదే ఇంట్లోనుంచి బయటకురాని పరిస్థితుల్లో బతుకున్నా. భార్య లక్ష్మీనరసమ్మ కూలి పనులు చేసి అన్నం పెడుతోంది. దగ్గరుండి ఇతరులు పర్యలు చేయకపోతే దుప్పట్లు తడిసిపోతాయి. అయినా రీవెరిఫికేషన్ చేయడం అన్యాయం కాదా?.

- నాగభూషణ, నాగిరెడ్డిపల్లి, అనంతపురం రూరల్ మండలం

ఇంటికొచ్చి పరిశీలించారు..



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డాక్టర్లు, అధికారులు ఇంటికొచ్చి పరిశీలించారు. నెలకు రూ.15వేల పింఛన్ మంజూరుచేశారు. అయితే రీవెరిఫికేషన్ పేరుతో నోటీసులు జారీచేసి మరోసారి సదరం క్యాంపునకు హాజరు కావాలన్నారు.

-బంగారమ్మ, తలుపూరు, ఆత్మకూరు మండలం

అధికారుల సమన్వయలోపం



విభిన్న ప్రతాభావంతుల సంక్షేమ శాఖ, డీఆర్‌డీఏ, డీసీహెచ్‌ఎస్, జీజీహెచ్‌ఎస్ ఉన్నతాధికారుల సమన్వయలోపం వల్ల మాకు తీరని అన్యాయం జరుగుతోంది. గత ప్రభుత్వంలో అక్రమంగా సదరం సర్టిఫికెట్లను ఇచ్చారని, ఏరివేతలో అర్హులకు అన్యాయం చేయడం తగదు.

- నరసింహులు, ముక్తాపురం, కనగానపల్లి మండలం, ఏపీ ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు

2,269 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా

అనంతపురం అర్బన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జిల్లాకు 2,269 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా అయినట్లు అనంతపురం ఏడీఏ అల్తాఫ్ అలీఖాన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రయన్నాయపల్లి రైల్వే స్టేషన్ వద్ద రైల్వే వ్యాగిన్ ద్వారా వచ్చిన ఎరువుల ర్యాక్‌ను ఆయన పరిశీలించారు. జిల్లాకు 14-35-14 రకం ఎరువులు 1,111 మెట్రిక్ టన్నులు, 20-20-0-14 రకం 1,158 మెట్రిక్ టన్నులు సరఫరా అయ్యాయన్నారు. వాటిని ఏపీ మార్క్‌ఫెడ్, రిటైల్ డీలర్లకు సరఫరా చేస్తామన్నారు.

మరో 527 మందికి ఉచిత ప్రైవేటు విద్య

● ఏపీసీ శైలజ

అనంతపురం విద్య, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టం కింద జిల్లాలో 527 మంది పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ శైలజ మంగళవారం తెలిపారు. ఐదు కిలోమీటర్ల పరిధిలోని ప్రైవేటు స్కూళ్లలో సీట్లు మిగిలిపోవడంతో ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు మరోమారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ సీట్లకు సోమవారం ఎస్పీడీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో లాటరీ తీసి, విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. జిల్లాకు చెందిన మరో 527మంది పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించారన్నారు. ఎంపికైన విద్యార్థులందరూ తమకు కేటాయించిన పాఠశాలల్లో ఈనెల 31వతేదీలోగా చేరిపోవాలనీ, లేకపోతే ఉచిత సీటు రద్దవుతుందని ఏపీసీ శైలజ తెలిపారు.

స్వర్ణ హోరు..!

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో అనంత వాసికి రెండు బంగారు పతకాలు

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో నగరానికి చెందిన రేయాన్స్ రెడ్డి రెండు బంగారు పతకాలు సాధించాడు. కాకినాడలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో లోకేశ్ రెడ్డి, సుభాషిణి దంపతుల కుమారుడు రేయాన్స్‌రెడ్డి ప్రతిభ కనబరచి రెండు స్వర్ణాలు కైవసం చేసుకున్నాడు. విజేతతోపాటు కోచ్ అంజనేయులును పలువురు అభినందించారు.



పతకం సాధించిన రేయాన్స్‌రెడ్డితో తల్లిదండ్రులు, కోచ్

జాతీయ సదస్సుకు డ్వామా ఏపీడీ



సుధాకర్ రెడ్డి

అనంతపురం అర్బన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వాటర్‌షెడ్ జాతీయ సదస్సు డ్వామా ఏపీడీ సుధాకర్ రెడ్డి హాజరుకానున్నారు. వాటర్ షెడ్ అభివృద్ధిలో ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ఈనెల 28, 29 తేదీల్లో ఢిల్లీలోని ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. రాష్ట్రం తరఫున జిల్లా వాటర్ షెడ్ విభాగ ఏపీడీ సుధాకర్ రెడ్డి ఎంపికయ్యారు. బుధవారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.

పారా లీగల్ వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు26 (ఆంధ్రజ్యోతి): పారా లీగల్ వలంటీర్ పోస్టులకు జిల్లాలోని మాజీ సైనికులు, వితంతువులు, వీరనారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి తిమ్మప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. నల్సా వీర్ పరివార్ సహాయత యోజన-2025 కింద ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో ఉచిత న్యాయసేవల క్లినిక్ ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలో పారా లీగల్ వలంటీర్ పోస్టులకు డిగ్రీ చదివిన మాజీ సైనికులు, వితంతువులు, వీరనారులు, డిపెండెంట్స్ సెప్టెంబరు 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు కొవ్వూర్‌నగర్‌లోని జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో నేరుగాగానీ, 08554-241146 ఫోన్ నంబరులోగానీ సంప్రదించాలని కోరారు.

ఎంబీబీఎస్ ప్రవేశాలు ప్రారంభం

తొలిరోజు 54 మందికి సీట్ల కేటాయింపు

అనంతపురం వైద్యం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నీట్-2025లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. 2025-26 విద్యాసంవత్సరం తొలిరోజైన మంగళవారం 54 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ షారోన్ సోనియా తెలిపారు. అడ్మిన్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శంకర్ నాయక్ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆలిండియా కోటా కింద ప్రవేశాల ప్రక్రియ ముగిసింది. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి స్టేట్ కోటా అడ్మిషన్లు చేపట్టారు. 22 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న విద్యార్థులకు మెరిట్ మేరకు సీట్లు కేటాయించారు. అనంతరం 24 నుంచి 29వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. సోమవారమే కౌన్సెలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో అలాట్‌మెంట్ కార్డు డౌన్‌లోడ్ కాలేదు. దీంతో మంగళవారం కౌన్సెలింగ్ ప్రారంభించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. బుధవారం వినాయక చవితి సెలవు అయినా కౌన్సెలింగ్ కొనసాగించనున్నట్లు అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శంకర్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు నీరజ, స్వాతి, లలిత భవాని, జగదీష్, ఏఓ చౌడేశ్వరి పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అడ్మిన్ వైస్ ప్రిన్సిపాల్ శంకర్ నాయక్

సస్పెండైన స్థానంలోనే మరోసారి..!

● హిందూపురం సీటీఓగా క్రిష్ణవేణి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): హిందూపురం సీటీఓగా క్రిష్ణవేణిని ఆన్ డ్యూటీ మీద నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ రకాల ఆరోపణలతో సస్పెండైన నాలుగు నెలలకే ఆమె అదే స్థానంలో పోస్టింగ్ తెచ్చుకున్నారు. వ్యాపార లావాదేవీలు ఎక్కువగా ఉండే హిందూపురం పట్టణ పరిధిలో కొందరు జీఎస్టీ ఎగవేసి, జీరో వ్యాపారం చేశారు. గుజిరీ, ఐరన్, పట్టు చీరలు, వక్కలు, గుట్కా తదితరాల అక్రమ రవాణా జరిగింది. ఆ సమయంలో సీటీఓ క్రిష్ణవేణి, మరో ముగ్గురు డీసీటీఓలపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఒకరంటే ఒకరికి సరిపడక ఉన్నతాధికారులకు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో విచారించిన ఉన్నతాధికారులు, ఈ ఏడాది ఫిబ్రవరి 25న నలుగురినీ సస్పెండ్ చేశారు. తిరిగి జూలై 4న డీసీటీఓలకు, 7న సీటీఓ క్రిష్ణవేణికి మరోచోట పోస్టింగ్ ఇచ్చారు. ఆ సమయంలోనూ పాత స్థానాలకే పోస్టింగ్‌లు తెచ్చుకోవాలని వారందరూ ప్రయత్నించినట్లు ప్రచారం జరిగింది.

సీటీఓ క్రిష్ణవేణిని కడప జాయింట్ కమిషనర్ కార్యాలయంలో సీటీఓగా నియమించారు. తాజాగా పాత స్థానంలోనే ఓడీపై నియమించారు. పన్నుల శాఖ ఉన్నతాధికారి నిజాయతీగా, ముక్కుసూటిగా వ్యవహరిస్తారని పేరుంది. కానీ ఈ వ్యవహారంతో పన్నుల శాఖలో చర్చ మొదలైంది. ఓ ముఖ్య ప్రజాప్రతినిధి పీఏ దీని వెనుక కీలకంగా పనిచేసినట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

7

అనంతపురం

జిల్లా వార్తలు

బుధవారం 27 ఆగస్టు 2025

సర్టిఫికెట్ల పరిశీలనకు
పక్కాగా ఏర్పాట్లు

● కలెక్టర్ వినోద్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి పలు అంశాలపై అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్టిఫికెట్ల పరిశీలనకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ధరలకు యూరియా అమ్మితే నోటీసులు ఇవ్వడంతోపాటు, చర్యలు తీసుకోవాలన్నారు. తల్లికి వందనం సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎన్పీసీఐ లింక్‌ను యాక్టివేట్ చేయాలనీ, మదర్, చైల్డ్ ఈకేవైసీ, గ్రీవెన్స్ పెండింగ్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించి నెలవారీ నివేదికలో 50శాతం కన్నా పాజిటివ్ తక్కువ ఉన్న పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బహురూపాల్లో ఏక దంతుడు

వినాయక చవితిని పురస్కరించుకుని వివిధ రకాల గణేష్ ప్రతిమలను రూపొందించారు. భక్తులు వారి అభిరుచి మేరకు కొనుగోలు చేసి, తీసుకెళ్తున్నారు. అలాంటి వాటిలో కొన్ని ఇలా...



బిల్వం కాయలతో తయారు చేసిన గణనాథుడు

బిల్వం కాయలతో...

అనంతపురం: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో శాంతిసేన ఉత్సవ సమితి 25వ వార్షికోత్సవం సందర్భంగా బిల్వపత్రం కాయలతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.
- ఆంధ్రజ్యోతి, అనంతపురం క్లాక్ టవర్



తాడిపత్రి వినాయక కాంప్లెక్స్‌లో చాక్లెట్లతో వినాయకుడు



విజయనగర్‌కాలనీలో పాప్‌కార్న్, ఉల్లిగడ్డలతో..

చాక్లెట్లు.. ఉల్లిగడ్డలతో..

తాడిపత్రి: పట్టణంలోని వినాయక కాంప్లెక్స్‌లో ఫైవ్‌స్టార్ చాక్లెట్లతో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విజయనగర్‌కాలనీలో పాప్ కార్న్, ఎర్ర ఉల్లిగడ్డలు, తెల్ల ఉల్లిగడ్డలతో రూపొందించిన వినాయక విగ్రహం పలువురిని ఆకర్షిస్తోంది.



సబ్బులు, షాంపులతో తయారు చేసిన వినాయకుని విగ్రహం



ఎలుక మీద కొలువు దీరిన వినాయకుడు



పేపర్ గుజ్జుతో తయారు చేసిన వినాయకుడు

పేపర్ గుజ్జుతో..

గుంతకల్లు టౌన్: పట్టణంలో కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో పేపర్ గుజ్జుతో ఎలుక మీద వినాయకుడిను తయారు చేయించారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో రూ.1.10లక్షలతో 12అడుగులలో పేపర్ రాళ్లు, గడ్డితో వినాయకుడిని తయారు చేయించారు.

సబ్బులు, షాంపులతో ...

పామిడి: పట్టణానికి చెందిన నాగతేజ అనే యువకుడు ఈ ఏడాది వెరైటీగా సబ్బులు, షాంపులు, కంఫర్ట్ ప్యాకెట్లతో వినూత్నంగా వినాయకుని విగ్రహం తయారు చేశారు. ఈ విగ్రహం తయారీకి 400 సింతాల్ సబ్బులు, 800 సంతూర్ సబ్బులు, 200 లక్స్ సబ్బులు, 200 చిక్ షాంపు ప్యాకెట్లు, 200 వాటిక షాంపు ప్యాకెట్లు వినియోగించారు. ఇందుకు సుమారు రూ. 30వేలు వరకూ ఖర్చు చేసినట్లు తెలిపారు. 15రోజుల్లో ఈ విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు.

జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు గౌసియా



రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి అందుకుంటున్న గౌసియా

అనంతపురం వైద్యం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ, ఎయిడ్స్ సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, మాదక ద్రవ్యాల వినియోగంపై నిర్వహించే జాతీయస్థాయి క్విజ్ పోటీలకు జిల్లా విద్యార్థి గౌసియా ఎంపికయ్యారు. గౌసియా తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని. ఈ నెల 23న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. కానీ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి, ప్రథమ బహుమతిని గెలుచుకుని, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమైంది. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ విభాగాధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, సూపర్‌వైజర్లు రమణ, మురళీ, రిడ్స్ మేనేజర్ నరేష్‌బాబు, శివారెడ్డి, విశ్వనాథ్‌లు విద్యార్థిని గౌసియాను అభినందించారు.

టమోటా కిలో రూ.34

అనంతపురం రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టామోటా గరిష్ఠంగా రూ.25తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌కు 3,300 టన్నుల టమోటా కాయలు వచ్చాయన్నారు. అదేవిధంగా టమోటా కిలో కనిష్ఠ ధర రూ.14, సరసరా ధర రూ.20తో విక్రయాలు జరిగాయని పేర్కొన్నారు.

రాష్ట్ర క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌లో ముగ్గురికి చోటు



దత్తారెడ్డి



ప్రదీప్‌రెడ్డి



వినయ్‌ప్రసాద్

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సీనియర్ క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌కు జిల్లాకు చెందిన ముగ్గురు ఎంపికయ్యారు. వినయ్‌ప్రసాద్, దత్తారెడ్డి, ప్రదీప్‌రెడ్డిని రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపిక చేసినట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి విజయనగరంలో నిర్వహించనున్న మల్టీ డే మ్యాచ్‌లకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారన్నారు.

మానసిక వేదనకు పరిహారం

వినియోగదారుల కమిషన్ తీర్పు

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినియోగదారులు పడిన మానసిక వేదనకు కూడా పరిహారం చెల్లించాల్సిందేనని జిల్లా వినియోగదారుల కమిషన్ స్పష్టం చేసింది. శింగనమలకు చెందిన బాధితుడికి రూ.20 వేలు చెల్లించాలని పేటీఎం నిర్వాహకులను ఆదేశిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. తన్వీర్ బాషా అనే యువకుడు పేటీఎం కంపెనీ నుంచి పేటీఎం సౌండ్ బాక్స్‌ను 2023 ఫిబ్రవరి 27వ తేదీ కొనుగోలు చేశాడు. ఆ తర్వాత దాన్ని డీ యాక్టివేట్ చేయాలని సదరు కంపెనీకి పలుమార్లు విన్నవించాడు. అయినా కంపెనీ స్పందించకుండా, నెల నెలా చార్జీలు విధించింది. గత ఏడాది అక్టోబరు 24న అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ.2480 తీసేసుకుంది. బాధితుడు పలుమార్లు కంపెనీ కస్టమర్ కేర్‌ను, గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. దీంతో జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, కంపెనీ వైపు నుంచి నిర్లక్ష్యం, కస్టమర్లకు అందించే సేవల్లో లోపం ఉన్నట్లు కమిషన్ అధ్యక్షురాలు శ్రీలత, సభ్యులు గ్రేస్ తేల్చారు. పేటీఎం కంపెనీ బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి తీసుకున్న రూ.2480 మొత్తాన్ని 9శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని ఆదేశించారు. బాధితుడి మానసిక వేదనకు రూ.20 వేలు, న్యాయపరమైన ఖర్చుల కోసం రూ.5 వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ మొత్తాన్ని 45 రోజుల్లో చెల్లించాలని, ఆలస్యమైతే మరో 12 శాతం వడ్డీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

'పరిశ్రమలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి'

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పరిశ్రమ నిర్వహించాలంటే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్ సూచించారు. స్థానిక జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో మంగళవారం చిన్నచిన్న పరిశ్రమలు నిర్వహించే మహిళా సంఘాల సభ్యులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ.. పరిశ్రమలకు బ్యాంకు రుణాలు పొందాలంటే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. పరిశ్రమలు నిర్వహించే ప్రతి ఒక్కరు చేయించుకోవాలని సూచించారు. దాదాపు 30 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శైలజ, పరిశ్రమల శాఖ ఏడీ రాజశేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఏ ఏపీడీ గంగాధర్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన కోసం స్థల పరిశీలన



రాప్తాడు సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

రాప్తాడు, ఆగస్టు 26(ఆంధ్ర జ్యోతి): సీఎం చంద్రబాబు సెప్టెంబరు 6న జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళ వారం స్థలాన్ని పరిశీలించారు. రాప్తాడు మండలం గంగలకుంట, రాప్తాడు ఆటో నగర్ వద్ద ఉన్న స్థలాలను మంత్రి పరిశీలించారు. అర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, రాప్తాడు తహసీల్దార్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి




రాకేష్ (ఫైల్)

యాడికి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రాయలచెరువులో రాకేష్(18) అనే యువకుడు మంగళవారం అనుమానాస్పదంగా మృతిచెందాడు. పోలీసులు తెలిపిన మేరకు రాయలచెరువు ఉప్పరవీధికి చెందిన ఆటోడ్రైవర్ రంగస్వామి, శిల్ప దంపతుల కుమారుడు రాకేష్ 8వ తరగతి వరకు చదువుకొని బడి మానేశాడు. చెడు స్నేహాలతో మద్యానికి బానిసయ్యాడు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విగ్రహం తీసుకురావడానికి ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు రాకేష్ గుంతకల్లుకు వెళ్లి వచ్చాడు. మార్గ మధ్యంలో మద్యం సేవించి, రాయలచెరువులో జాతీయ రహదారి పక్కన ఉన్న ఒక మెకానిక్ షాపు వద్ద బండపై నిద్రించాడు. రాకేష్ స్నేహితులు ఈ విషయాన్ని అతడి తండ్రి దృష్టికి తీసుకువెళ్లారు. మద్యం మత్తు దిగిపోతే ఇంటికి వస్తాడులే అని తండ్రి అన్నారు. ఆ తరువాత నిద్రలోనే మృతి చెందిన రాకేష్‌ను గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి మృతదేహాన్ని ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించారు.

వెలంకని ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తమిళనాడులో జరగనున్న వెలంకని ఆరోగ్య మాత ఉత్సవాలను పురస్కరించుకుని గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వెలంకని-లోకమాన్య తిలక్ ప్రత్యేక రైలు (01162) ఈ నెల 28న వెలంకనిలో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 4-20 గంటలకు లోకమాన్య తిలక్ టెర్మినల్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (01163) సెప్టెంబరు 7న మధ్యాహ్నం 1 గంటకు లోకమాన్యతిలక్ టెర్మినల్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 3 గంటలకు వెలంకనికి చేరుకుంటుందన్నారు. అలాగే సెప్టెంబరు 9న వెలంకని-లోకమాన్య తిలక్ ప్రత్యేక రైలు (01164) వెలంకనిలో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 4-20 గంటలకు లోకమాన్య తిలక్ టెర్మినల్‌కు చేరుకుంటుందన్నారు. ఈరైళ్లు థానే, కల్యాణ్, లోనావాలా, పూనా, డౌండ్, షోలాపూర్, కలబురగి, వాడి, యాదగిరి, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, కాట్పాడి, తిరువన్నమలై, విల్లుపురం, మయిలదుతురై, నాగపట్టణం మీదుగా వెలంకనికి చేరుకుంటుందన్నారు.

చీనీ టన్ను రూ.17వేలు



అనంతపురంరూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.17వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.12వేలు పలికాయని పేర్కొన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 742 టన్నుల చీనీ కాయలు వచ్చినట్లు తెలిపారు.

న్యూస్ బాక్స్

రూ.5 లక్షల బీమా చెక్కు పంపిణీ



బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆకుతోటపల్లికి చెందిన పూజారి శ్రీనివాసులు ఈ ఏడాది మార్చిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించారు. సదరు వ్యక్తి టీడీపీ సభ్యత్వ నమోదు కలిగి ఉండటంతో రూ.5 లక్షల ఇన్సూరెన్స్(ప్రమాద బీమా)మంజూరయింది. అందుకు సంబంధించిన చెక్కును మంగళవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాప్తాడు మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గాజే మురళీ పాల్గొన్నారు.

ఎస్కేయూ ఉద్యోగిపై మహిళ ఫిర్యాదు..?

అనంతపురం రూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూలో పనిచేస్తున్న ఉద్యోగిపై ఓ మహిళ ఫిర్యాదు చేయడం ఆయా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం సదరు ఉద్యోగిపై ఓ మహిళ దిశ పోలీసు స్టేషన్‌కు వెళ్లినట్లు సబంధిత ఉద్యోగ వర్గాల వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. దిశ పోలీసు స్టేషన్‌ను ఓ ఉన్నతస్థాయి పోలీసు అధికారి వద్దకు పంచాయితీ వెళ్లినట్లు సమాచారం. గతంలో సదరు ఉద్యోగి వర్సిటీలో ని ఓ విభాగంలో పనిచేస్తున్న సమయంలోనే పలు ఫిర్యాదులు అప్పటి ఉన్నతాధికారులకు వెళ్లాయి. గత ప్రభుత్వంలో అతడిని వెనకేసుకొచ్చారన్న విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా జీతాల అంశంపై బహిరంగ లేఖ రాసి తా నింతే అంటూ ప్రస్తుత అధికారులకు ఓ స్థాయి హెచ్చరికలు చేశారు. ప్రస్తుత అధికార వర్గాల్లో కొంతమంది.. ఆ ఉద్యోగికి ర క్షణ కవచం లా ఉన్నారు. పలువర్గాల్లో చర్చ సాగుతోంది. ఆ ఉద్యోగి ప్రమోషన్ విషయంలో కూడా విమర్శలున్నాయి. ఆ ఉద్యోగిపై ఫిర్యాదులు కూడా వెళ్లాయి. ఆయనగత ప్రభుత్వం చర్య లు తీసుకోలేదంటే ఆయన పలుకుబడి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. దీంతో అతడు మరింత పేట్రేగిపోతున్నాడన్న వాదనలు వ ర్సిటీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. విద్యార్థినులు, మహిళా ఉ ద్యోగుల అవసరాలను ఆసరాగా చేసుకుని విశ్లత చేష్టలకు పాల్పడినట్లు అనేకసార్లు ఫిర్యాదులు వెళ్లాయి. తాజాగా మహిళా ఉద్యోగి.. పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

ఇంటి తలుపులు బద్దలు కొట్టి చోరీ

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆదర్శనగర్‌లో సోమవారం రాత్రి ఓ ఇంటి తలుపులు బద్దలు కొట్టి దుండగులు చోరీ చేశారు. అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో బాబు అనే ఆటోడ్రైవర్ నివాసం ఉంటున్నాడు. ఏదో పనిపై సోమవారం రామగిరికి వెళ్లాడు. ఇది గమనించిన దుండగులు రాత్రి ఇంటికి ఉన్న ఐరన్ గేట్ లాక్‌ను తొలగించారు. చెక్క డోర్ లాక్ రాకపోవడంతో.. బద్దలు కొట్టారు. బీరువా విప్పి స్థానికులు రాత్రి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చే సరికి దొంగలు తమ పని కానిచ్చేశారు. దొంగలు 8 తులాల బంగారం నగలు, రూ.40 వేలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు బాబు పేర్కొన్నాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన శిక్షణ శిబిరం

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక న్యూటౌన్ బాలుర జూనియర్ కళాశాలలో బాల్ బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్, సీనియర్ జట్లకు పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనెమోహన్, సాకే వెంకటేశులు ఆయా జట్లకు క్రీడాకారులకు డ్రె స్సులు పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న జట్లు ప్రకాశం జిల్లా వెల్లటూరులో ఈనెల 29 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమునారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో జిప్సం

శింగనమల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు రాయితీతో జిప్సం అందుబాటులో ఉందని ఏఓ అనేష్‌కుమార్ తెలిపారు. మండలంలో 30 టన్నుల జిప్సం ఆయా గ్రామాల్లో ఉందని వివరించారు. రాయితీ పోను రైతులు 50 కిలోల బస్తాకు రూ.187 చెల్లించాలని తెలిపారు.

గూగూడులో చక్కెర వేలం

నార్పల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూగూడులో వెలసిన గూగూడు కుళ్లాయిస్వామికి భక్తులు సమర్పించిన చక్కెర బహిరంగ వేలం పాటను ఈఓ శోభ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో గూగూడు గ్రామానికి చెందిన వ్యక్తి 6,624 కిలోల చక్కెరను రూ. 2,41,776కు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పింఛన్లను పునరుద్ధరించాలి


శింగనమల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు తరిమెల నారాయణ కోరారు.మంగళవారం మండలంలో అర్హత ఉన్నా నోటీసులు జారీ చేసిన దివ్యాంగులతో కలసి ఎంపీడీఓ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. అర్హత ఉన్న దివ్యాంగులు అందరికీ పింఛన్ పునరుద్ధరించాలని అన్నారు. అర్హులైన దివ్యాంగుల పింఛన్లు కొనసాగించాలని శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంపీ సాకే సమన్వయకర్త ఎంవీ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల కన్వీనర్ పూల ప్రసాద్ ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం

ఆత్మకూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలో అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తెలిపారు. ప్రభుత్వం వికలాంగులు 40శాతం పైబడిన వారందరికి పింఛన్లు ఇవ్వడానికి ప్రత్యేక జీఓ విడుదల చేసినట్లు వివరించారు. మండలంలో 1110 పింఛన్లు ఉండగా.. వారిలో 444 మంది వికలాంగుల పింఛన్లు పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. పరిశీలన అనంతరం 291మందికి నోటీసులు అందజేశామని వివరించారు.

నేషనల్ స్పోర్ట్స్ కల్చరల్ సెల్

రాష్ట్ర అధ్యక్షుడిగా మహేష్‌బాబు



అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నరేంద్రమోదీ విచార మంచ్ ఆధ్వర్యంలో నడిచే నేషనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన ఎంటీ మహేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెల్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు నిర్మల్, సుభాజులు మహేష్‌బాబును నియమించినట్లు ప్రకటించారు. తనకు అవకాశం కల్పించినందుకు ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు బురదమయం.. ప్రయాణం నరకప్రాయం

● చెరువుకట్ట రోడ్డుపై మోకాలిలోతు గుంతలు ● అవస్థలు పడుతున్న పాదచారులు, వాహనదారులు

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఉన్న చెరువుకట్ట రోడ్డుపై ప్రయాణం ప్రత్యక్ష నరకంగా కనిపిస్తోంది. కళ్ల ముందు మోకాలిలోతు గుంతలు..అపై పూర్తి బురదమయం. ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నగరానికి ఆనుకుని ఉన్న బుక్కరాయసముద్రం-అనంతపురం చెరువు రోడ్డుపై ప్రజల రాకపోకలకు వీలుగా ఉంది. ఇప్పటికే ఏర్పడిన మోకాలిలోతు గుంతలు...అపై గత వారం పదిరోజులుగా కురుస్తున్న వర్షానికి పూర్తిగా బురదమయంగా మారింది. కదిరి, ధర్మవరం, బెంగళూరు వైపు నుంచి వచ్చే వాహనాలతో పాటు అనంత నగరంలో నుంచి తాడిపత్రి వైపు వెళ్లే వాహనాలకు అనువుగా చెరువుకట్ట రోడ్డు ఉంది. గుంతలు, వాటిలో నిలిచిన బురదతో ద్విచక్రవాహనాలతో పాటు భారీ వాహనాలు, కార్లు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే మోకాలిలోతు గుంతలు పడడంతో పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. కలెక్టరేట్‌కు ఎదురుగా ఉన్న ఈ చెరువుకట్ట రోడ్డుకు మరమ్మతులు చేయడంలో మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నాలుగుసార్లు చెరువుకట్ట రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినా తిరస్కరించారు. కూటమి ప్రభుత్వమయినా చెరువుకట్ట రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చెరువుకట్టపై బురదమయంగా మారిన రోడ్డు, ద్విచక్ర వాహనదారుల అవస్థలు

అంబేడ్కర్ భవన్ ఏర్పాటుకు నిధులివ్వండి

మంత్రి డోలాకు శింగనమల ఎమ్మెల్యే వినతి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం క్రైం/శింగనమల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేడ్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు ఇవ్వాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంత్రి డోలా బాల వీరాంజనేయులును కోరారు. మంగళవారం అనంతపురం వచ్చిన ఆయనను ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీకేఎస్‌లో అంబేడ్కర్ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలన్నారు. నియోజకవర్గంలో ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. ఎస్సీ విద్యార్థుల వసతి గృహాల్లో అదనపు భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు ఇవ్వాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

'విగ్రహాల ఆవిష్కరణకు తరలిరండి'

రామగిరి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రామగిరి టీడీపీ కార్యాలయ ఆవరణలో ఈనెల 29న టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం రామగిరి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు ఎల్.నారాయణ చౌదరి, రామ్మూర్తినాయుడు, రంగయ్య, సుధాకర్, పరంధామయాదవ్, శ్రీరాములునాయక్, ముత్యాలు, శంకర, శ్రీనివాసులు, విశ్వనాథ్, లింగమయ్య, శీన, మాట్లాడుతూ.. పరిటాల రవీంద్రజయంతిని ఈనెల 30 జరగనున్న సందర్భంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. 29న ఉదయం 10గంటలకు ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. అనంతరం రామగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ అతిథిగృహ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 30న పెనుకొండలో మంత్రి సవిత ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్ధార్థ పాల్గొంటారన్నారు.

ఆత్మకూరు ఎంపీడీఓపై ఎంపీపీ ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మండలంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీఓ సహకారం అందించలేదని స్థానిక ఎంపీపీ హేమలత జడ్పీ సీఈఓ శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎంపీపీతో పాటు సర్పంచ్, మాజీ సర్పంచ్, వైసీపీ నాయకులు సీఈఓను కలిశారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో ఎలాంటి అభివృద్ధి పని చేద్దామన్నా.. ఎంపీడీఓ సహకారం అందించడం లేదని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టే పనుల్లో మార్పులు చేయాలని చెప్పినా పట్టించుకోలేదన్నారు. సంబంధిత సీఈఓ మాట్లాడుతూ.. స్థానిక సమస్యలపై స్థానికంగా మీరే కూర్చుని మాట్లాడుకుంటే సరిపోతుందని న మ్మదానం చెప్పారు. రాజకీయంగా మీరు నిర్ణయం తీసుకోండి. అందుకు అనుగుణంగా ఎంపీడీఓ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తారన్నారు.

ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం



విద్యుత్ స్తంభం అమర్చుతున్న దృశ్యం

రాప్తాడు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగనపల్లిలో దశాబ్దాల కాలం నుంచి నెలకొన్న విద్యుత్ సమస్య ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో పరిష్కారమైందని టీడీపీ మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి తెలిపారు. మంగళవారం లింగనపల్లిలో టీడీపీ నాయకులు పర్యటించి విద్యుత్ సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. దశాబ్దాల కాలం నుంచి లింగనపల్లిలో ఇళ్లపైన 11 కేవీ విద్యుత్ తీగలు ఉండేవన్నారు. వీటి వల్ల కొంత మంది గ్రామస్థులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. ఎన్నికల సమయంలో పరిటాల సునీత గ్రామానికి వెళ్లినప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి 11 కేవీ విద్యుత్ తీగలను ఇళ్లపై నుంచి తొలగించి పొలాల్లో లాగుతున్నామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ శివప్రసాద్, టీడీపీ నాయకులు కొండప్ప, శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, రాము పాల్గొన్నారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

ఆత్మకూరు ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): 'మీ సమస్య-మా బాధ్యత' కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కదకదాల కళ్యాణ మండపంలో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో 650 మంది పలు సమస్యలతో కూడిన అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనరసింహ,తహసీల్దార్ లక్ష్మీ నాయక్, టీడీపీ నాయకులు శకాలకోడెని, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు. పింఛన్ల తొలగింపు నోటీసులు వచ్చిన దివ్యాంగులు అందోళన చెందవద్దని మండల టీడీపీ కన్వీనర్ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 40శాతం వికలాంగత్వం ఉన్న వారికి పింఛను ఇస్తామని ప్రకటించిందని తెలిపారు.

పోస్టుల ఎంపికకు అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి

అనంతపురం విద్య, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ-2025 నియామకాలలో అభ్యర్థులకు పోస్టుల ఎంపికకు అవకాశం కల్పించాలని ఎస్సీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, ఎంఈఏఏ జాతీయ ఉపాధ్యక్షుడు బండారు శంకర్ వేర్వేరు ప్రకటనలలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలో పోటీతీవ్రంగా ఉందని, దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థులు ఖాళీలు ఎక్కువగా ఉన్న ఎస్జీటీ పోస్టులకు తొలి ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. చాలా మంది ఎస్జీటీతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికయ్యారని, వారికి అవకాశం కల్పించాలని అన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

అధికారులు, పర్యావరణవేత్తల పిలుపు



మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న అర్బన్ బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్, బీజేపీ నాయకులు, శ్రీకాలపీఠం వ్యవస్థాపకురాలు ఉమాదేవి

(న్యూస్ నెట్‌వర్క్-ఆంధ్రజ్యోతి)

మట్టి వినాయక విగ్రహాలను పూజించి కాలుష్యరహిత వినాయక చవితి పండుగ జరుపుకుందామని అర్బన్ బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుభాష్‌రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయ విభాగంలో మురళీధర్ చేతుల మీ దుగా ఉచితంగా మట్టివినాయక విగ్రహాలను పం పిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, రొళ్ల భాస్కర్, అనీల్‌నాయుడు, సీఈఓ విజయభాస్కర్, విశ్వనాథ మేనేజర్ లోకనాథ్ పాల్గొన్నారు.

● హౌసింగ్‌బోర్డులో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండ్ర రాజేష్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవిరెడ్డి చేతుల మీదుగా ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మారుతీగోవిందప్రసాద్, ఈశ్వర ప్రసాద్, నాయకులు నాగేంద్ర, మల్లేశ్వరి, లక్ష్మణ్, చక్రధర్ యాదవ్, తిరుమల రెడ్డి, కుమారయ్య, నాగేంద్ర, పోతులయ్య, ఆనంద్, రవి పాల్గొన్నారు.

● కొడిమి సమీపంలోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్‌లో వినాయక చవితి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి విద్యాసంస్థల అధినేత చిరంజీవిరెడ్డి, చైర్మన్ అరుణకుమారిరెడ్డి, డైరెక్టర్ వినూత్నరెడ్డి హాజరయ్యారు. కాలుష్య రహిత వినాయక చవితిని జరుపుకుందామని ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణుప్రియ అన్నారు.

● ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రొళ్ల భాస్కర్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ కార్యదర్శి మహేంద్ర, సోనీ, ఇండియన్ రెడ్ క్రాస్ వలంటీర్ బాలాజీ, మైబారత్ వలంటీర్ దివ్యతేజ, ఎన్ఎస్ఎస్ వలంటీర్ తేజస్విని పాల్గొన్నారు.

● రామన్‌స్కూల్, శ్రీరామకృష్ణ విద్యాలయం, సాయిసిద్దార్థ పాఠశాల, మినర్వా పాఠశాలలో వినాయకుడికి విద్యార్థులు, టీచర్లు భక్తిశ్రద్ధలతో పూజలు చేయించారు.

● ఆర్ట్స్ కళాశాలలో పౌర అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, ఏఓ వెంకటరమణ, బోటనీ విభాగాధిపతి శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ పీఓ విష్ణుప్రియ, మహిళా సాధికారత సెల్ బిందా, కోఆర్డినేటర్ గిరిధర్‌తో కలిసి మట్టిప్రతిమలను పంపిణీచేశారు.

● 50వ డివిజన్‌లో వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. నాయకులు అనంతచంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఓబిరెడ్డి, కేవిల్ దేవి, సుజాతరెడ్డి, పార్వతది పాల్గొన్నారు.

● శ్రీ కాళపీఠం ఆధ్వర్యంలో పాతూరు గుత్తిరోడ్డులోని ఎస్ఆర్ ఫౌండేషన్ స్కూల్ వద్ద పీఠం అధ్యక్షురాలు ఉమాదేవి చేతుల మీదుగా 300 మందికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధ్యాన గురువు హనుమంతు, త్రీటౌన్ సీఐ శాంతిలాల్, రవికాంత్ రమణ, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు తాళంకి వెంకటరత్నమయ్య, ఉపాధ్యక్షుడు రమణ, గోసేవా ప్రముఖ్ సోమశేఖర్, పుట్టపర్తి శేషాచార్యులు పాల్గొన్నారు. మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని నగరపాలక సంస్థ కమిషనర్ బాలాస్వామి అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ప్రెస్ క్లబ్ కమిటీ, ఏపీయూడబ్ల్యూజే, జాప్ సంయుక్తంగా మట్టివినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఉచిత ప్రవేశానికి డబ్బు కట్టాలంట..!

● నేలపైనే కూర్చోవాలని షరతు
● సీవీఆర్ స్కూల్‌పై డీఈఓకు విద్యార్థిని తల్లి ఫిర్యాదు



డీఈఓకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థిని తల్లి మంజుల

అనంతపురం విద్య, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పేద పిల్లల చదువుల కోసం ప్రభుత్వం ఉన్నత ఆశయంతో తీసుకు వచ్చిన చట్టాలను ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు నీరుగార్చుతున్నాయి. ఆర్టీఈ చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేద పిల్లలకు కేటాయించాల్సి ఉంటుంది. వీటికి నిబంధనల ప్రకారం ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుంది. అందులో భాగంగా ఆనంతపురం నగరానికి చెందిన విద్యార్థిని ప్రభుత్వం సీవీఆర్ స్కూల్‌లో సీటు కేటాయించింది. దీంతో ఆ పాఠశాలలో చేర్పించడానికి వెళితే.. 'రూ. 24వేలు డబ్బులు కట్టండి.. బెంచీలు, కుర్చీలు లేవు.. నేలపైనే కూర్చోవాలి.. అందుకు ఒప్పుకుంటేనే స్కూల్‌లో చేర్పించండి.. లేదంటే వెనక్కు వెళ్లిపోండి' అని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ షరతులు విధిస్తోందని విద్యార్థిని తల్లి మంజుల మంగళవారం డీఈఓ ప్రసాద్‌బాబును కలిసి ఫిర్యాదు చేశారు. 'ఇదేమి న్యాయం సార్.. ప్రభుత్వం మాలాంటి పేదోళ్లకు చదువుకోవడానికి అవకాశం కల్పిస్తే సీవీఆర్ స్కూల్ వాళ్లేమో డబ్బులు కడితేనే చేర్చుకుంటామని మలకనగా మాట్లాడుతున్నారు.' అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని, లేదా ఆనడానికి అనుమతించాలని, విచారణ చేసి చర్యలు తీసుకుంటామని బాధిత తల్లికి డీఈఓ హామీ ఇచ్చి పంపారు.

'ప్రకాశ్‌రెడ్డి.. మాపై విమర్శలు చేస్తే నాలుక కోస్తా'




సమావేశంలో మాట్లాడుతున్న మహానందరెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): 'ప్రకాశ్‌రెడ్డి..మాపై అనవసర విమర్శలు చేస్తే నీ నాలుక కోస్తా' అని వైసీపీ సొసైటీ పరుచు మహానందరెడ్డి రాప్తాడు మాజీ ఎమ్మెల్యేను మాటలు హెచ్చరించారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, ఇందుకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి కారణమని అన్నారు. పరిటాల సునీతతో రాజీ అయ్యానని మాట్లాడారని అన్నారు. మాపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. పార్టీ కోసం తాము పనిచేస్తుంటే.. ఉజ్జాతంలో కి వెళ్లి గుజరాత్‌లో దాక్కున్నావన్నారు. తోపుదుర్తి భాస్కర్‌రెడ్డిపై దాడి చేయించారని, అధికార మదంతో పోలీసుల ద్వారా అనేక దౌర్జన్యాలు చేశారని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు తన భార్యను తీసుకెళ్లి అవమానించారని అన్నారు. ఇంకా తమపై కక్ష సాధింపు చేస్తూ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో అనేక అ రాచకాలు చేశారని..ఇందులో దగ్గుపాటి పాత్ర కూడా ఉందని ఆరోపించారు. మీ అన్నదమ్ములంతా మా ఇంటి వద్దకు వచ్చి సపోర్ట్ చేయమని అడుక్కున్నది మరిచిపోయావా అని నిలదీశారు. ఇప్పుడు పోగొట్టుకుని నీ గెలుపుకోసం పని చేశామన్నారు. ఇంత చేసే పరిటాల సునీత కోసం పని చేశామని చెబుతావా అన్నారు. అమెరికాలో ఉన్న తమ అన్న కొడుకుకు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కాల్ చేసి మహానందరెడ్డిని చంపుతామని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్ రికార్డ్స్ ఉన్నాయి..అన్నీ బయట పెడతామన్నారు. పరిటాల కుటుంబంతో, దగ్గుపాటి ప్రసాద్‌తోనూ ప్రకాశ్‌రెడ్డి లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారన్నారు.

రుద్రంపేట సర్పంచ్‌కు చెక్‌పవర్ పునరుద్ధరణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 8 నెలల క్రితం రద్దు చేసిన రుద్రంపేట సర్పంచ్ చెక్‌పవర్‌ను షరతులతో పునరుద్ధరించినట్లు డీపీఓ నాగరాజునాయుడు మంగళవారం ప్రకటనలో తెలిపారు. లోకాయుక్తాలో సమోదైన కేసును దృష్టిలో పెట్టుకుని జనవరి 3న, డీపీఓ రుద్రంపేట సర్పంచ్ చెక్‌పవర్‌ను రద్దు చేశారు. దీంతో సర్పంచ్ పద్మావతి కలెక్టర్‌కు అప్పీల్ చేసుకున్నారు. సర్పంచ్ సమర్పించిన సంజాయిషీని పరిశీలించిన కలెక్టర్ 8 నెలల తరువాత షరతులతో కూడిన చెక్‌పవర్‌ను పునరుద్ధరించారు. ఈ కేసు లోకాయుక్త కోర్టులో పెండింగ్‌లో ఉండడం వల్ల అక్కడి తీర్పుకు లోబడి విచారణ నివేదిక వచ్చే అంశాలు సర్పంచ్‌కు కూడా వర్తిస్తాయని షరతుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, రామగిరి సీఐ శ్రీధర్, ఏఓ మురళి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టాక్‌తో పాటు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలన్నారు. ముఖ్యంగా యూరియా కృత్రిమ కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారుల తనిఖీలు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న పలువురు ఎరువుల దుకాణాల యజమానులు దుకాణాలను మూసి వేశారు.

ఉద్యోగోన్నతులకు సహకరించండి

జడ్పీ సీఈఓను కోరిన ఎంపీడీఓలు



ఎంపీడీఓలతో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సీనియార్టీకి అనుగుణంగా ఉద్యోగోన్నతికి సహకరించాలని ఉమ్మడి జిల్లాలోని పలువురు ఎంపీడీఓలు జడ్పీ సీఈఓ శివశంకర్‌ను కోరారు. పంచాయతీరాజ్ కమిషనర్ నుంచి ఎంపీడీఓల్లో సీనియార్టీకి అనుగుణంగా డీడీఓల ఉద్యోగోన్నతికి తగిన విధంగా ఏసీఆర్ పంపించాలని ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఏసీఆర్ అందించడానికి పలువురు ఎంపీడీఓలు మంగళవారం జడ్పీ కార్యాలయంలో సీఈఓను కలిసి ఏసీఆర్‌లో సంతకాలు చేయించి పంపించారు. ఈ సందర్భంగా సీనియార్టీకి అనుగుణంగా ఉద్యోగోన్నతులు జాబితాను తగిన సహకారం అందించాలని కోరారు. ఉద్యోగోన్నతుల జాబితాలో గాండ్లపెంట ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, హిందూపురం-సరస్వతి, నల్లచెరువు-రఘునాథ్‌గుప్తా, అమడగూరు - ఆజాద్, గుమ్మఘట్ట- రామకృష్ణ, గోరంట్ల-నరేంద్రకుమార్, పెద్దపప్పూరు-శకుంతల, పెనుకొండ-నరేష్‌కృష్ణ, పామిడి ఎంపీడీఓ తేజోత్సలు సంబంధించిన ఏసీఆర్ కమిషనర్ కార్యాలయానికి పంపడానికి సిద్ధం చేశారు.

న్యూస్ బాక్స్

కంది పంటకు ఎండు తెగులు

కూడేరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన కంది పంటకు ఎండు తెగుళ్లు సోకుతోందని ఏఓ శుభకర్ తెలిపారు. మంగళవారం మండలం కొర్రకోడు, చోళసముద్రం గ్రామాల్లో కంది, వేరుశనగ, శనగ, ఆముదం పంటలను ఆయన పరిశీలించారు. వాటికి ఆకుమచ్చ తెగుళ్లు, పచ్చపురుగు సోకే ప్రమాదముందన్నారు. వేరుశనగ పంటకు పచ్చపురుగుకు నివారణకు థైయోడికార్బ్ రెండు వందల లీటర్ల నీటిలో 300 గ్రాముల కలిపి పిచికారి చేయాలన్నారు. కందికి ఎండు తెగుళ్ల నివారణకు కాపరాక్సీ క్లోరైడ్ మూడు గ్రాములు లేక కార్బన్డిజం ఒక గ్రాము ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పచ్చపురుగు నివారణకు డైమిథియేట్ లీటర్ నీటికు రెండు ఎంఎల్ కలిపి పిచికారి చేయాలన్నారు.

● విడపనకల్లు : కంది పైరులో సూక్ష్మ పోషకాలు అయిన ఐరన్ దాతువు లోపము కనిపిస్తోందని, దాన్ని నివారించాలంటే మూడు గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్‌ను లీటర్ నీటిలో కలిపి మొక్కలకు పిచికారి చేయాలని ఏఓ హెచ్ పెన్నయ్య సూచించారు. మండలంలోని పొలికి, అంచనహాలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కంది పైరు ఏపుగా పెరగాలంటే ఎకరాకు 20 కేజీల యూరియాను సాళ్లకు ఆనుకుని విత్తాలన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

గుత్తి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌ను వచ్చేనెల 13న నిర్వహిస్తున్నామని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి కాశీవిశ్వానాథాచారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులు రాజీ కాబోయే సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పీడీ రత్నం, ఏజీపీ ఫక్రుబాషా, సీనియర్ న్యాయవాదులు మనోహర్‌బాబు, రాంగోపాల్, మహమ్మద్ రసూల్, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, ఇస్మాల్, చంద్రకాంత్‌రెడ్డి, కోర్టు సిబ్బంది సాధిక్ వలి పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ఉరవకొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌకుంట్ల, రాకెట్ల గ్రామాల్లో ఉరవకొండ జూనియర్ సివిల్ న్యాయాధికారి దుర్గాకల్యాణి న్యాయవిజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ

గుత్తి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊబిచెర్లలో వ్యవసాయ భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ మంగళవారం విచారణ చేపట్టారు. ఊబిచెర్ల గ్రామానికి చెందిన రంగనాయకులుకు చెందిన సర్వే నెంబర్ 99బీ2 3.85 ఎకరాల భూమి ఉండేది. రంగనాయకులుకు నాగరాజు, సుధాకర్ కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు నాగరాజు మొత్తం భూమిని తన భార్య సుజాత పేరుపైన ఈ ఏడాది జూలై 29న స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిష్టర్ చేయించాడు. దీనిపై రంగనాయకులు, చిన్న కుమారుడితో కలిసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ అధికారులు, రెవెన్యూ అధికారులు బాధితుల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుణ్యవతి, ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ మంజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎస్‌వీఐఎస్ పాఠశాలలో చవితి వేడుకలు


వేషధారణల్లో విద్యార్థులు

గుంతకల్లు టౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక కొనకొండ్ల రోడ్డులోని శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. వినాయక వేషధారణలో విద్యార్థులు పాల్గొన్నారు. వినాయక చవితి పండుగ విశిష్టతను విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంజునాథ్, కరస్పాండెంట్లు ఓంకార్, గురు, హెచ్‌ఎం నాగమణి, సీఈఓ శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌చార్జి సరోజమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక ఘాట్ పరిశీలన

గుంతకల్లుటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఉన్న వినాయక ఘాట్‌ను టీడీపీ మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, మున్సిపల్ కమిషనర్ నయీమ్‌అహ్మద్ మంగళవారం పరిశీలించారు. ఐబీసీ కాలువ చుట్టూ ముళ్లకంపలు, చెత్తచెదారాన్ని తొలగించాలన్నారు. వారి వెంట టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, రామన్నచౌదరి, సింగిల్ విండో అధ్యక్షుడు తలారిమస్తానప్ప, నాయకులు ప్రతాప్‌నాయుడు, లక్ష్మీనారాయణ, ఫజులు, ఫ్రూట్‌మస్తాన్, శివన్న, బీజేపీ నాయకులు విజయలక్ష్మిమున్సిపల్ అధికారులు ఉన్నారు.

యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలి

ఉరవకొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం కింద పంపిణీ చేసిన పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని ఏఎంఎస్ టీం సభ్యుడు రామచంద్ర సూచించారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరికరాలను మంగళవారం ఆయన పరిశీలించారు. సంపద తయారీ కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం లేనందున ఇక్కడ ఉంచినట్లు కార్యదర్శి గౌస్‌సాహెబ్ తెలిపారు. త్వరలోనే అక్కడ కాంపౌండ్ ఏర్పాటు చేసి, ఈ పరికరాలను వినియోగంలోకి తెస్తామన్నారు. వారి వెంట డీడబ్ల్యూఎస్‌సీ డిస్ట్రిక్ కన్సల్టెంట్ జ్యోతి, స్వచ్ఛ భారత్ ఎంసీఓ జయప్రకాష్ గౌడ్ ఉన్నారు.

గుండె పోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి


రాజశేఖర్ (ఫైల్)

కూడేరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలం ఉదిరిపికొండ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ (33) మంగళవారం వేకువజామున గుండెపోటుతో మరణించాడు. ఆయనకు భార్య గౌతమి, ఇద్దరు పిల్లలున్నారు. రాజశేఖర్ మృతదేహానికి డ్వామా పీడీ సలీంబాషా, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఏపీఓ పోలేరయ్య నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, రాజశేఖర్ భార్యకు ఉద్యోగమివ్వాలని టీడీపీ నాయకులు పోలా మహేష్, పాల వెంకటేష్, ధనుంజయ్య, వీరుపాక్షి, కమ్మశివ, వీరభద్ర డ్వామా పీడీని కోరారు.

అర్హుల పింఛన్లను తొలగించకండి

యాడికి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పునఃపరిశీలన పేరుతో అర్హులైన దివ్యాంగులకు పింఛన్లను తొలగించరాదని వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ నాగేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు శివప్రసాద్, ఉపేంద్రగౌడ్, వెంకటరామిరెడ్డి ఉన్నారు.

రిజర్వాయర్‌కు 2,070 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బెళుగుప్ప, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో 2,070 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 2, 030 క్యూసెక్కులు ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు మంగళవారం తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 1.724 టీఎంసీల నీటి నిల్వ ఉందని, ఫేజ్-2కు 1,495 క్యూసెక్కుల నీరు వెళ్తోందని తెలిపారు.

దండాలయ్యా.. డీజే వద్దయ్యా..!

● ఉత్సవాల్లో మితిమీరిన సౌండ్లు
● గుండె ఆగితే బాధ్యులెవరు..?
● వినాయక వేడుకల్లో డీజే వద్దంటున్న భక్తులు


బొమ్మనహాళ్‌లో డీజేలతో ఊరేగుతున్న యువత (ఫైల్)

బొమ్మనహాళ్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): భక్తిశ్రద్ధలతో సంప్రదాయంగా.. ప్రశాంతంగా.. భక్తిగీతాలతో నిర్వహించాల్సిన వినాయక చవితి సంబరాలు.. రాను రాను డీజే భారీ శబ్దాలు.. డిస్కో పాటలతో కలుషితం అవుతున్నాయి. చిన్న.. చిన్న గ్రామాల్లో సైతం డీజేలతో ప్రశాంతతను దూరం చేస్తున్నారు. ఇటీవల ఈ భారీ డీజేల సౌండ్లకు కొందరు యువకులు సైతం గుండె పోటుతో మరణించారు. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని పూజించడం కంటే కొంతమంది నిర్వాహకులు ఆధిపత్యం ప్రదర్శించడంలోనే గొప్పదనం ఉందని భావిస్తున్నారు. దీంతో హంగు, ఆర్భాటాలతో వేడుకలు నిర్వహించేందుకు పోటీ పడుతున్నారు. టపాసులు, మైకులు, డీజేలతో గ్రామాల్లో మార్మోగిపోతున్నాయి. దీనిని తప్పని పెద్దవారు చెప్పలేకపోవడం.. చెప్పినా యువత వినకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. డీజే సౌండ్‌ను అవసరానికి మించి పెంచడం వల్ల గణేష్ వేడుకల్లో చిన్నారులు, గర్భిణులు బాలింతలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు వినాయక చవితి వస్తోందంటే భయపడిపోతున్నారు. వినాయక ఉత్సవ మండపాల వద్ద కొంతమంది నిర్వాహకులు భక్తులకు సౌకర్యంగా వేడుకలు నిర్వహించాల్సింది పోయి పెద్ద తలనొప్పిగా మారారనే విమర్శలున్నాయి. ముఖ్యంగా మైకు శబ్దం 50 నుంచి 55 డెసిబల్స్ లోపు ఉండాలి ... అలాంటిది డీజే సౌండ్‌ను 120 నుంచి 150 డెసిబల్స్ వరకు పెంచి పిచ్చిపిచ్చి డ్యాన్సుతో పిల్లలు, యువకులు ఊగిపోతుంటారు. ఫలితంగా జనావాసాల మధ్య మనుషుల గుండెలతోపాటు ఇళ్లలోని సామాన్లు కూడా చెదిరిపోయేలా బెంబేలెత్తిస్తున్నారు. ఒకప్పుడు వినాయక చవితి వస్తుందంటే అందరూ భక్తితో ఎదురుచూసేవారు. నేడు అమ్మో వినాయక చవితి వస్తుందా అందరు కంగారు పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా యువత వినాయక చవితిని ఆహ్లాదకర వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని యువతను భక్తులు, మహిళలు, వృద్ధులు కోరుతున్నారు.

డీజేలకు అనుమతి లేదు

మండలంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలి. మండపాలు, ఊరేగింపుల్లో డీజే ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేదు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టరాదు. నియమాలను అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

-నబీరసూల్, ఎస్‌ఐ బొమ్మనహాళ్

ఘనంగా వెండి వినాయక విగ్రహం ఊరేగింపు


వెండి వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

గుంతకల్లుటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగను పరస్కరించుకుని అవోపా వినాయక ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో వరసిద్ది వెండి వినాయక విగ్రమాన్ని ఊరేగించారు. మంగళవారం శాశ్వత విగ్రహ సేవాదాతలు పువ్వాడి చంద్రశేఖర్ స్వగృహం నుంచి వెండి వినాయకుడిని పల్లకిలో కొలువు దీర్చి మేళాతాళలతో కన్యకా పరమేశ్వరి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వెండి విగ్రహానికి అభిషేకం, 108 వెండి పుష్పాలతో అర్చన, ఉంజల్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

గుంతకల్లు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీ వీధిలోని కోదండరామస్వామి దేవాలయానికి ధర్మకర్తల మండలిని నియమించడానికి దేవదాయశాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ఆలయానికి ధర్మకర్తగా ఉండటానికి ఆసక్తి కలవారు ఫారం-2 దరఖాస్తును వచ్చే నెల 10వ తేదీలోపు జిల్లా దేవాదాయ శాఖాధికారికి పంపాలని ఈఓ మల్లికార్జున మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 94406 99921ను సంప్రదించాలన్నారు.

వైభవంగా వార్షిక పూజోత్సవం


అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

బెళుగుప్ప, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక గౌరసముద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవాన్ని మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు.

బసంపల్లిలో మారెమ్మ జాతర


ఆలయ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

శెట్టూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బసంపల్లిలో మారెమ్మ జాతరను మంగళవారం నిర్వహించారు. మారెమ్మదేవత గుడి చుట్టూ ఎడ్లబండ్లు, బోనాలతో ప్రదక్షిణ చేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఉరవకొండ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం సమీపంలోని మారెమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వంశరాజుల ఆధ్వర్యంలో గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి... అమ్మవారిని అభిషేకించారు.

దుగ్గిలమ్మ జాతర



రాయదుర్గంరూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో దుగ్గిలమ్మ జాతర మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారికి వేపాకుచీర సారే సమర్పించారు.





వినాయక చవితి సందడి



ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్ : వినాయక చవతి పండుగను పురస్కరించుకుని పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రధాన సర్కిళ్లు మంగళవారం సాయంత్రం నుంచి కిటకిటలాడాయి. వినాయక మట్టి విగ్రహాలు, పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలతో వీధులు కిక్కిరిసాయి. వినాయకుడి విగ్రహాలను కొలువుదీర్చేందుకు మండపాలను వీధివీధిల్లో ఏర్పాటు చేశారు.

మహిళ ఆత్మహత్య

శెట్టూరు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్లచేడు గ్రామానికి చెందిన రామకృష్ణ భార్య శివలింగమ్మ (32) కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకుంది. ఆమె తరచూ కడుపునొప్పితో బాధపడేది. శనివారం నొప్పి తీవ్రం కావడంతో భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందును తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. బంధువులు వెంటనే అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు. కోలుకోలేక ఆమె సోమవారం రాత్రి మరణించింది. కేసు దర్యాప్తులో ఉంది. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు.

రైలు ఢీ కొని 20 గొర్రెలు మృతి

కళ్యాణదుర్గం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపురం గేట్ వద్ద రైలు ఢీ కొనడంతో 20 గొర్రెలు మంగళవారం మరణించాయి. యర్రంపల్లిలో వాసులు ఈరన్న, గంగప్పలకు చెందిన గొర్రెలు సుమారు 250 దాకా మేత కోసం సమీప పొలాల్లోకి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో కదిరిదేవరపల్లి నుంచి తిరుపతికి వెళ్లే రైలు కళ్యాణదుర్గం వెళ్తూ.. నారాయణపురం గేట్ వద్ద రైలు పట్టాలు దాటుతున్న గొర్రెలను ఢీకొంది. దీంతో 20 గొర్రెలు అక్కడికక్కడే మరణించాయి. సుమారు రూ.2 లక్షలదాకా నష్టం జరిగిందని గొర్రెల కాపరులు విలపించారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

పుట్లూరు, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారులో మంగళవారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో పుట్లూరుకు చెందిన జావీద్ తీవ్రంగా గాయపడ్డాడు.అతను తాడిపత్రి నుంచి పుట్లూరుకు బైక్‌పై వస్తుండగా.. మరో బైక్ ఎదురుగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో జావీద్ కాలు విరిగింది. తాడిపత్రికి తరలించి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

జూదరుల అరెస్టు

బ్రహ్మసముద్రం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం పేకాటాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ నరేంద్రకుమార్ తెలిపారు. వారి నుంచి రూ. 13,300ను స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేశామని తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగింపు నిర్వహిస్తున్న సభ్యులు

గుత్తి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుడి ప్రతిమను కొలువుదీర్చి 11రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీకృష్ణ ప్రతిమను ఊరేగించారు.







బెళుగుప్పలో తహసీల్దార్, గుంతకల్లులో వాసిగిరి మణికంఠ, పామిడిలో చిరంజీవిరెడ్డి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

మట్టి విగ్రహాల పంపిణీ

బెళుగుప్ప, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక సన్‌రైజర్ ఇంగ్లీష్ మీడియం విద్యానికేతన్ ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా 350 మందిక మట్టి విగ్రహాలను, 500 మొక్కలను మంగళవారం పంపిణీ చేశారు. ఇందులో తహసీల్దార్ అనిల్ కుమార్ కరెస్పాండెంట్ మారెన్న పాల్గొన్నారు.

● గుంతకల్లుటౌన్ : స్థానిక అజంతా సర్కిల్‌లో జనసేన పార్టీ నాయకుడు ఉదయ్‌ఫణి రాయల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ సమన్వయకర్త వాసిగిరి మణికంఠ, బలిజ సంఘం పెద్దలు కోటేశ్వరావు, బెల్లంరాజు, పవన్, గాజుల రఘు, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీదేవి, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండుకుమార్ పాల్గొన్నారు.

● పామిడి: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బీజేపీ సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఇందులో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, పలు వినాయక ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తాడిపత్రి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): విజయవాడ కేఎల్ యూనివర్శిటీలో ఎయిడ్స్‌పై మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో స్థానిక జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న గౌసియా ప్రథమస్థానంలో నిలిచి రూ.10వేలు బహుమతి అందుకున్నారు. సెప్టెంబరు 7న ముంబైలో నిర్వహించే జాతీయస్థాయి క్విజ్ పోటీలకు రాష్ట్రం తరఫున పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ తెలిపారు.


గౌసియాకు చెక్కు అందజేస్తున్న అధికారులు

ఘనంగా మదర్ థెరిసా జయంతి

గుంతకల్లుటౌన్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మదర్ థెరిసా జయంతి సందర్భంగా స్థానిక టీవీ స్టేషన్ వద్ద ఆమె విగ్రహానికి మంగళవారం పలువురు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఇందులో టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్, జేవీవీ వేదిక అధ్యక్షుడు గంగరాజు, కార్యదర్శి హరిప్రసద్‌యాదవ్, విక్టరీ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమారి, అమ్మదీవెన సంస్థ అధ్యక్షుడు మేస్త్రీ దొడ్డప్ప, సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


బాధితుడిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కంబదూరు గ్రామానికి చెందిన ప్రకాశ్ అక్కడి పోలీస్‌స్టేషన్‌లోనే ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మంగళవారం జరిగింది. కంబదూరుకి చెందిన ప్రకాశ్ వద్ద టెట్రా ప్యాకెట్లు దొరడంతో పోలీసులు సోమవారం అతడిని పట్టుకుని వచ్చారు. మంగళవారం స్టేషన్‌కు ప్రకాశ్‌ను పిలిపించారు. అంతలోనే ప్రకాశ్ స్టేషన్‌లో ఉన్న కిచెన్ రూమ్‌లోకి వెళ్లి ఓ పదునైన కత్తిని తీసుకుని తన ఎడమ చేతిని కోసుకున్నాడు. దీన్ని గమనించిన ఓ కానిస్టేబుల్ సహచర పోలీస్ సిబ్బంది సాయంతో అతడిని కంబదూరు ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. అధిక రక్తస్రావం కావడంతో ప్రకాశ్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు ఈ ఘటనను గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఈ విషయమై కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్‌ను వివరణ కోరగా అరెస్టు చేస్తారని పోలీసులనే భయపెట్టడానికే ఇలా ఆత్మహత్యకు యత్నించాడన్నారు. ప్రకాశ్‌పై గతంలో కర్ణాటక మద్యం కేసులో 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సమస్యలపై కౌన్సిలర్ల మండిపాటు

గుత్తి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): పలు సమస్యలపై కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆధ్వర్యంలో కమిషనర్ జబ్బర్‌మీయా సమక్షంలో మంగళవారం నిర్వహించారు. వార్డుల్లో కుక్కల బెడద అధికంగా ఉందని, వాటి నివారణకు చర్యలు చేపట్టడంలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తిఆర్‌ఎస్‌లో కేబుల్ ఏర్పాటుకు తవ్వకాలు చేపట్టి రోడ్డు మరమ్మతులు చేయలేదని కౌన్సిలర్ వరదరాజులు విమర్శించారు.

అవమాన భారంతో ఆత్మహత్య


గొల్ల లక్ష్మీనరసప్ప (ఫైల్)

గోరంట్ల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూగానిపల్లికి చెందిన గొల్ల లక్ష్మీనరసప్ప (43) అవమాన భారంతో మంగళవారం ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ శేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీనరసప్ప సోదరుడు తిరుపతిలో నివసిస్తున్నాడు. సోదరుడి కుమార్తెను బూగానిపల్లిలో తన వద్దే ఉంచుకుని, లక్ష్మీనరసప్ప చదివిస్తున్నాడు. అమ్మాయిని పోస్టల్ శాఖలో పనిచేస్తున్న మల్లాపల్లికి చెందిన మనోహర్ ప్రేమ పేరుతో వేధిస్తుండేవాడు. దీనిపై మనోహర్ కుటుంబ సభ్యులను లక్ష్మీనరసప్ప మందలించాడు. వారు లక్ష్మీనరసప్పను తీవ్రస్థాయిలో దూషించారు. దీంతో మనస్తాపం చెందిన అతడు గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక చింతచెట్టుకు ఉరేసుకుని, మరణించాడు. అటుగా వెళ్లిన గ్రామస్థులు గుర్తించి, కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని, బోరున విలపించారు. అతడికి భార్య రత్నమ్మ, కుమారుడు జగన్నాథ్, ప్రశాంత్ ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మనోహర్‌పై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పెనుకొండ తరలించినట్లు సీఐ తెలిపారు.

బాలికపై అత్యాచారయత్నం

-ఆలస్యంగా వెలుగులోకి..

మడకశిర టౌన్, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అదే గ్రామానికి చందిన నల్లప్ప అనే దాదాపు 55 సంత్సరాలు పైబడిన వ్యక్తి అత్యాచారానికి యత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు తెలిపిన మేరకు... ఈనెల 22న ఉదయం బాలిక బహిర్భూమికి వెళ్లగా నల్లప్ప ఆమెను పొదలోకి లాక్కెళ్లి అత్యాచారానికి యత్నించాడు. అతడి బారి నుంచి బాలిక తప్పించుకుని ఇంటికి వెళ్లి, తల్లిదండ్రులకు విషయం తెలిపింది. దీంతో బాలిక తండ్రి పోలీసుల దృష్టికి ఈ సంఘటనను తీసుకెళ్లాడు. వారు స్పందించకపోవడంతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లాడు. వారు ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మడకశిర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సీఐ నాగేష్‌బాబును వివరణ కోరడానికి ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. కాగా బాలికపై అత్యాచారానికి యత్నించిన నల్లప్ప పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

ముగ్గురిపై అక్రమ ఆయుధాల కేసు

బత్తలపల్లి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లబోయనపల్లి గ్రామంలో మూడురోజుల కిందట జరిగిన ఘర్షణలో ముగ్గురిపై అక్రమ ఆయుధాల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ మంగళవారం తెలిపారు. మండలంలోని గంటాపురం జగ్గు అనుచరుడు కౌశిక్ వద్ద తుపాకీ దొరికిన విషయం తెలిసిందే. కౌశిక్‌ను విచారించగా బొగ్గులు కాల్చే వారి నుంచి విశ్వనాథ్ అనే టీడీపీ నాయకుడు డబ్బు వసూలు చేస్తున్నాడని, అతడిని బెదిరించి వాటా తీసుకోవాలని తనకు, సాంబాకు గంటాపురం జగ్గు చెప్పాడన్నారు. అందుకే తుపాకీ ఉంచుకున్నట్లు తెలిపాడు. దీంతో గంటాపురం, జగ్గు, కౌశిక్, సాంబాలపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపాడు. అలాగే కౌశిక్, సాంబాలపై దాడి చేసిన విశ్వనాథ్‌తో పాటు ఆయన అనుచరులు కళ్యాణ్, నరేంద్ర, రాజేష్‌చౌద రి, చంద్రలను కూడా కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

రైలుకింద పడి యువకుడి మృతి

పెనుకొండ రూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండాపురం సమీపంలో రైలు కింద పడి మతీన్ బేగ్(33) అనే యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తుమకూరు జిల్లా సింగరగొంనహళ్లి గ్రామానికి చెందిన నయాజ్ బేగ్ కుమారుడని రైల్వే పోలీసులు తెలిపారు. కీమెన్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఐపై కేసు నమోదు

గోరంట్ల, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గోరంట్ల అప్‌గ్రేడ్ సీఐగా పనిచేసిన సుబ్బరాయుడుపై ఓ సివిల్ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం కేసు నమోదు చేశారు. మండలంలోని నల్లన్నపల్లికి చెందిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసప్పను అప్పటి సీఐ సుబ్బరాయుడు వైసీపీ నాయకుల ఒత్తిడితో స్టేషన్‌కు పిలిపించి, అసభ్య పదజాలంతో తీవ్రంగా అవమానించాడు. దీంతో సీఐ సివిల్ వ్యవహారంలో జోక్యం చేసుకుని, తన ప్రత్యర్థులతో కుమ్మక్కై తనను ఇబ్బంది పెట్టినట్లు లక్ష్మీనరసప్ప పెనుకొండ జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు ఫిర్యాదు చేశాడు. కోర్టు ఆదేశాల మేరకు ప్రాథమిక విచారణ చేపట్టి, సీఐపై కేసు నమోదు చేశారు. ఆ సీఐ సుబ్బరాయుడు నవంబరు 13న కోర్టు ముందు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు.

రాష్ట్ర క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపిక


దత్తారెడ్డి


ప్రదీప్‌రెడ్డి


వినయ్‌ప్రసాద్

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సీనియర్ క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌కు జిల్లాకు చెందిన ముగ్గురు ఎంపికయ్యారు. వినయ్‌ప్రసాద్, దత్తారెడ్డి, ప్రదీప్‌రెడ్డిని రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపిక చేసినట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి విజయనగరంలో నిర్వహించనున్న మల్టీ డే మ్యాచ్‌లకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారన్నారు.

చీనీ టన్ను రూ.17వేలు

అనంతపురంరూరల్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.17వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపికశ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.12వేలు పలికాయని పేర్కొన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 742 టన్నుల చీనీ కాయలు వచ్చినట్లు తెలిపారు.

ఎంత అన్యాయం !

● పింఛన్ల తొలగింపుపై భగ్గుమన్న అర్హులు ● న్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు

నల్లమాడ, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): అర్హులైన విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల పింఛన్లు రద్దు చేయడంపై ఆయా వర్గాలు భగ్గుమంటు న్నాయి. నకిలీ ధ్రువపత్రాలతో పింఛన్ పొందుతున్న వారిని తొలగించడం సబబే కానీ, అర్హులకు అన్యాయం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మండలంలో 251 దివ్యాంగుల పింఛన్ల తొలగింపునకు నోటీసులు జారీ చేశారు. ఇందులో ఎముకల సమస్యలున్న వారు 177మంది, కంటి చూపు సమస్య ఉన్నవారు 26మంది, చెవి సమస్య ఉన్నవారు 33మంది, బుద్ధిమాంద్యం ఉన్న వారు 15మంది ఉన్నారు. వీరందరిని పింఛన్లకు అనర్హులుగా నిర్ధారించి, తొలగించడానికి నోటీసులు జారీచేశారు. వీరిలో అర్హులను కూడా తొలగించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

వీధిన పడుతున్న పరిస్థితి

ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌తో వైద్యంతో పాటు కుటుంబ పోషణ కూడా వీరికి జరిగిపోయేది. ప్రస్తుతం పింఛన్ తొలగించడంతో కుటుంబం వీధిన పడాల్సి వస్తోందని వాపోతున్నారు. లబ్ధిదారులు దివ్యాంగ సర్టిఫికెట్లు తీసుకువస్తే నల్లమాడ, కదిరి, హిందూపురం, అనంతపురం తదితర ఆసుపత్రులలో వెరిఫికేషన్ చేస్తామని సచివాలయ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో లబ్ధిదారులు తగిన ధ్రువపత్రాలతో వెరిఫికేషన్‌కు వెళ్లారు. వైద్యులు వాటిని పరిశీలించి పంపారు. ఇది జరిగిన రెండు నెలల తరువాత మీకు వికలత్వం లేదన్న రీతిలో పింఛన్ తొలగిస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. దీంతో పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ తొలగింపు నోటీసులు అందుకున్న వారు పునరుద్ధరణకు తగిన ధ్రువపత్రాలతో రావాలని అధికారులు తెలపడంతో వారంతా ఎంపీడీఓ కార్యాలయానికి క్యూ కట్టారు.

మరోసారి దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీఓ ఆజాద్

మండలంలో 251మంది దివ్యాంగులకు పింఛన్ రద్దు అయినట్లు నోటీసులు ఇచ్చాం. నోటీసులు తీసుకున్న లబ్ధిదారులు మరోసారి వికలత్వం, ఆధార్, నోటీసు జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకుంటే వారికి తేదీలిచ్చి, వైద్యులు సర్టిఫికెట్లు పరిశీలించి, అర్హులైనవారికి పింఛన్లు మంజూరు చేస్తారు.

జీవనం ఎలా?: గంగాదేవి, నల్లమాడ


మంచానికే పరిమితమైన దివ్యాంగురాలు గంగాదేవి

నేను నడవలేను, కూర్చోలేను. నాకు గత 15 సంవత్సరాలుగా పింఛన్ వస్తోంది. వికలత్వం గతంలో వైద్యులు 70శాతం వేశారు. రూ. ఆరువేలు పింఛన్ వస్తోంది. ఇటీవల అనంతపురం ఆసుపత్రికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రమ్మన్నారు. వెరిఫికేషన్‌లో పింఛన్లు పోయాయని తెలిసి, సచివాలయానికి వెళ్లగా, ప్రస్తుతానికి మీపేరులేదు, రెండో లిస్టు వస్తుంది. అప్పుడు చూస్తామంటున్నారు. అంతవరకు నా జీవనం ఎలా?

35 ఏళ్ల కిందటి నుంచి పింఛన్ తీసుకుంటున్నా



నాకు వికలత్వం 70శాతముంది. నేను 35 ఏళ్ల కిందటి నుంచి పింఛన్ తీసుకుంటున్నా. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం వైద్యుల వద్దకు వెళ్లా. వాళ్లు దాన్ని చూసి పొమ్మన్నారు. తీరా ఇప్పుడు పింఛన్ తొలగించినట్లు నోటీసులు అందించారు. పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నా. నేనే ఏమీ పనిచేయలేను. ఉన్నతాధికారులు నా సమస్యను పరిశీలించి, పింఛన్ వచ్చేలా చూడాలి.

-నాగేంద్ర, నల్లమాడ

నోటీసు ఇవ్వడం ఏమిటో?



నాను 30 సంవత్సరాల నుంచి పింఛన్ తీసుకుంటున్నా. వైద్యులు నా సర్టిఫికెట్ పరిశీలించారు. తరువాత పింఛన్ రాదని నోటీసు వచ్చింది. పింఛన్ రాకపోతే ఎలా బతకాలో, ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి అడిగితే, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

- శివకుమార్ నాయక్, నల్లమాడ

ప్రాణంతీసిన లైన్‌మన్ నిర్లక్ష్యం

-విద్యుదాఘాతంతో యువకుడి మృతి

తనకల్లు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉస్తిలిపల్లి గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో దినకూలీ మట్టమడుగు చంద్రశేఖర్ అలియాస్ చందు(35) మృతి చెందాడు. ఎస్ఐ గోపి తెలిపిన మేరకు లైన్‌మన్ షఫీ వద్ద తనకల్లుకు చెందిన చందు దినసరి కూలీగా పని చేసేవాడు. ఈక్రమంలో మంగళవారం ఉదయం ఉస్తిలిపల్లి వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి ఎగ్ ఫ్యూజులు వేయాలని తీసుకెళ్లాడు. అక్కడ ఫ్యూజులు వేయడానికి కొక్కంటి ఫీడర్‌కు ఎల్‌సీ తీసుకోవాల్సి ఉండగా, లైన్‌మన్ నిర్లక్ష్యంగా వంకపల్లి ఫీడర్‌కు తీసుకున్నారు. ఇది తెలియని చందు ఎల్‌సీ తీసుకున్నారన్న ధైర్యంతో విద్యుత్ స్తంభం ఎక్కి ఫ్యూజులు వేయడానికి ప్రయత్నించాడు. ఎల్‌సీ తీసుకోని కారణంగా విద్యుదాఘాతానికి గురై స్తంభంపైనే మృతి చెందాడు. మృతుడి భార్య భార్య భవాని ఫిర్యాదు మేరకు తనకల్లు పోలీసులు కేసు నమోదు చేసి, చందు మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

మానసిక వేదనకు పరిహారం

వినియోగదారుల కమిషన్ తీర్పు

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వినియోగదారులు పడిన మానసిక వేదనకు కూడా పరిహారం చెల్లించాల్సిందేనని జిల్లా వినియోగదారులు కమిషన్ స్పష్టం చేసింది. శింగనమలకు చెందిన బాధితుడికి రూ.20 వేలు చెల్లించాలని పేటీఎం నిర్వాహకులను ఆదేశిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. తన్వీర్ బాషా అనే యువకుడు పేటీఎం కంపెనీ నుంచి పేటీఎం సౌండ్ బాక్స్‌ను 2023 ఫిబ్రవరి 27వ తేదీ కొనుగోలు చేశాడు. ఆ తర్వాత దాన్ని డీ యాక్టివేట్ చేయాలని సదరు కంపెనీకి పలుమార్లు విన్నవించాడు. అయినా కంపెనీ స్పందించకుండా, నెల నెలా చార్జీలు విధించింది. గత ఏడాది అక్టోబరు 24న అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ.2480 తీసేసుకుంది. బాధితుడు పలుమార్లు కంపెనీ కస్టమర్ కేర్‌ను, గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. దీంతో జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, కంపెనీ వైపు నుంచి నిర్లక్ష్యం, కస్టమర్లకు అందించే సేవల్లో లోపం ఉన్నట్లు కమిషన్ అధ్యక్షురాలు శ్రీలత, సభ్యులు గ్రేస్ తేల్చారు. పేటీఎం కంపెనీ బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి తీసుకున్న రూ.2480 మొత్తాన్ని 9శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని ఆదేశించారు. బాధితుడి మానసిక వేదనకు రూ.20 వేలు, న్యాయపరమైన ఖర్చుల కోసం రూ.5 వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ మొత్తాన్ని 45 రోజుల్లో చెల్లించాలని, ఆలస్యమైతే మరో 12 శాతం వడ్డీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

అవినీతి ప్రవాహం..!

సింగిల్ జాబ్‌కార్డులతో రూ.లక్షలు స్వాహా
విచారణ పేరుతో అధికారుల వసూళ్లపర్వం
సామాజిక తనిఖీ అధికారులపై దౌర్జన్యం
ఉపాధి పనుల్లో ఆగని అక్రమాలు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఉపాధి పనుల్లో అవినీతి మాత్రం ఆగడం లేదు. నిరుపేద కూలీల కడుపు నింపాల్సిన ఉపాధి పథకం రాజకీయ నాయకులు, ఉపాధి సిబ్బంది, అధికారులకు కల్పవృక్షంగా మారింది. జిల్లాలో ఉపాధి పనుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రిలో పలు కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ అక్రమాలపై విచారణ పేరుతో కాలయాపన చేసిన అధికారులు ఓ ఫీల్డు అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. పనులు చేయకున్నా, చేసినట్లు చూపించి, రూ.లక్షల ఉపాధి సొమ్ము స్వాహా చేసిన వారిని మాత్రం వదిలిపెట్టారు. తమ అవినీతి, అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు రాజకీయ నాయకులతో చేతులు కలిపిన ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్లు తమ అనుచరులతో ఉపాధి అధికారులు, రాష్ట్ర సామాజిక తనిఖీ బృందం అధికారులపైనే దౌర్జన్యాలకు దిగుతుండటం గమనార్హం.

రూ.లక్షలు స్వాహా

సాధారణంగా రేషన్‌కార్డులోని కుటుంబ సభ్యులను ప్రాణికంగా తీసుకుని అందరికి కలిపి ఒక జాబ్‌కార్డు ఇస్తారు. ఒంటరి మహిళలు, పురుషులకు సింగల్ జాబ్‌కార్డులు ఇస్తారు. జిల్లాలోని అనేక మండలాల్లో ఒక రేషన్‌కార్డులో నలుగురు కుటుంబ సభ్యులున్నా, విడివిడిగా జాబ్‌కార్డులు జారీ చేసి, వారు పనికి రాకున్నా వచ్చినట్లు బిల్లులు పెట్టి ప్రతినెలా రూ.లక్షలు కొల్లగొడుతున్నారు. ఒకే కుటుంబంలోని వారికి విడిగా జాబ్‌కార్డు ఇవ్వకూడదన్న నిబంధనలు లేవంటూ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.



డ్వామా కార్యాలయం

ఆ అధికారి కనుసన్నల్లోనే...

ఉపాధి పథకంలో కీలకంగా వ్యవహరించే ఓ జిల్లా అధికారి కనుసన్నల్లోనే అవినీతి దందా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఉపాధి పనుల్లో ఆయనకు తెలియకుండా ఏపని జరగదు. క్షేత్రస్థాయిలోని టెక్నికల్, ఫీల్డు అసిస్టెంటు, ఉపాధి సిబ్బంది అక్రమాలే ఆ అధికారికి కాసుల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. పైకి నిజాయతీ పరుడినని డాంబికాలు పలికే ఆయన అక్రమాలకు పాల్పడ్డ వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు గుంజుతు న్నట్లు తెలిసింది. ఉపాధి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతున్నట్లు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరిస్తుంటారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తరువాత విచారణ పేరుతో ఉద్యోగులను హడలెత్తించడం, అందినకాడికి దండుకోవడం ఈ అధికారికి సర్వసాధారణమనే ఆరోపణలున్నాయి. ప్రతినెలా ఒక మండలం నుంచి నిర్ణీత మొత్తం ఈ అధికారి నిర్ణయించిన విధంగా రావాల్సిందే. ఈమామూళ్ల వసూళ్లకోసం తనకు అనుకూలమైన అధికారులను బృందంగా ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ అధికారి అవినీతి బాగోతంపై రాష్ట్రాధికారులు దృష్టి సారించడంతో జిల్లా వదిలి వెళ్లడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది.


వెంగళమ్మచెరువులో సామాజిక తనిఖీ దృశ్యం (ఫైల్)

సామాజిక తనిఖీ బృందంపై దౌర్జన్యం

తమ అవినీతి అక్రమాలు సామాజిక తనిఖీలో బయటపడతాన్న భయంతో తనిఖీలకు వచ్చిన అధికారుల బృందాలపైనే దౌర్జన్యాలకు దిగుతున్నారు. గత కొద్దిరోజులుగా జిల్లాలోని పుట్టపర్తి, నల్లమాడ మండలాల్లో రాష్ట్రస్థాయి బృందం సామాజిక తనిఖీలు జరుపుతోంది. ఇందులో భాగంగా గ్రామాల్లోకి వెళ్లి ఉపాధి పనులు గురించి గ్రామ సభ నిర్వహించి ప్రజలు, కూలీల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. పనులకు వెళ్లకున్నా, వెళ్లినట్లు బిల్లులు చేసిన వ్యవహారంపై లోతుగా ఆరా తీస్తున్నారు. ఈబృందం రెండురోజుల కిందట పుట్టపర్తి మండలంలోని ఓగ్రామంలో సామాజిక తనిఖీ కోసం గ్రామసభ నిర్వహించింది. ఈ సమయంలో తమ అవినీతి బాగోతం బయటపడుతుందన్న భయంతో కొంతమంది రాజకీయ నాయకులు, ఉపాధి సిబ్బంది కొందరిని రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించారు. తనిఖీ బృందం సభ్యులపై దౌర్జన్యానికి దిగారు. తనిఖీలు చేయడానికి మీరెవరంటూ బృందం సభ్యులను బూతులు తిట్టినట్లు తెలిసింది. దీంతో భయపడిన సామాజిక సంఘం సభ్యులు అక్కడనుంచి వెనుతిరిగినట్లు సమాచారం.

సింగిల్ జాబ్‌కార్డులు ఇవ్వకూడదు

ఒకే రేషన్‌కార్డులో కుటుంబ సభ్యులకు విడివిడిగా జాబ్‌కార్డులు ఇవ్వకూడదు, రేషన్‌కార్డు నుంచి విడిపోయినా, ఒంటరిగా ఉన్నవారికి మాత్రమే విడిగా జాబ్‌కార్డు ఇస్తాం. ఒకే కుటుంబంలో ఉండి సింగల్ జాబ్‌కార్డు పొందిన విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

-శ్రీలక్ష్మి, డ్వామా ఇన్‌చార్జి పీడీ

ముగిసిన శిక్షణ శిబిరం

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక న్యూటౌన్ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో బాల్ బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్, సీనియ ర్ జట్లకు పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్‌మోద్దీన్, సాకే వెంకటేశులు ఆయా జట్లలోని క్రీడాకారులకు డ్రె స్సులు పంపిణీ చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న జట్లు ప్రకాశం జిల్లా చెవ్వూరులో ఈనెల 29 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.


శిబిరం ముగింపు కార్యక్రమంలో సభ్యులు, క్రీడాకారులు

పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): కంబదూరు గ్రామానికి చెందిన ప్రకాశ్ అక్కడి పోలీస్‌స్టేషన్‌లోనే ఆత్మహత్యకు యత్నించిన సంఘటన మంగళవారం జరిగింది. కంబదూరుకి చెందిన ప్రకాశ్ వద్ద టెట్రా ప్యాకెట్లు దొరడంతో పోలీసులు సోమవారం అతడిని పట్టుకుని వచ్చారు. మంగళవారం స్టేషన్‌కు ప్రకాశ్‌ను పిలిపించారు. అంతలోనే ప్రకాశ్ స్టేషన్‌లో ఉన్న కిచెన్ రూమ్‌లోకి వెళ్లి ఓ పదునైన కత్తిని తీసుకుని తన ఎడమ చేతిని కోసుకున్నాడు. దీన్ని గమనించిన ఓ కానిస్టేబుల్ సహచర పోలీస్ సిబ్బంది సాయంతో అతడిని కంబదూరు ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. అధిక రక్తస్రావం కావడంతో ప్రకాశ్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు ఈ ఘటనను గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఈ విషయమై కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్‌ను వివరణ కోరగా అరెస్టు చేస్తారని పోలీసులనే భయపెట్టడానికే ఇలా ఆత్మహత్యకు యత్నించాడన్నారు. ప్రకాశ్‌పై గతంలో కర్ణాటక మద్యం కేసులో 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటి తలుపులు బద్దలు కొట్టి చోరీ

అనంతపురం క్రైం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆదర్శనగర్‌లో సోమవారం రాత్రి ఓ ఇంటి తలుపులు బద్దలు కొట్టి దుండగులు చోరీ చేశారు. అనంతపురం రూరల్ పోలీస్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో బాబు అనే ఆటోడ్రైవర్ నివాసం ఉంటున్నాడు. ఏదో పనిపై సొంతూరు రామగిరికి వెళ్లాడు. ఇది గమనించిన దుండగులు రాత్రి ఇంటికి ఉన్న ఐరన్ గేట్ లాక్‌ను తొలగించారు. చెక్క డోర్ లాక్ రాకపోవడంతో... బద్దలు కొట్టారు. శబ్దం విన్న స్థానికులు రాత్రే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చే సరికి దొంగలు తమ పని కానిచ్చేశారు. దొంగలు 8 తులాల బంగారం నగలు, రూ.40 వేలు ఎత్తుకెళ్లినట్టు బాధితుడు బాబు పేర్కొన్నాడు. దీనిపై రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా కేసు నమోదు చేయలేదు.

ఎస్కేయూ ఉద్యోగిపై మహిళ ఫిర్యాదు?

అనంతపురంరూరల్, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూలో పనిచేస్తున్న ఉద్యోగిపై ఓ మహిళ ఫిర్యాదు చేయడం ఆయా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంగళవారం సదరు ఉద్యోగిపై ఓ మహిళ దిశ పోలీసు స్టేషన్‌కు వెళ్లినట్లు సబంధిత ఉద్యోగ వర్గాల వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. దిశ పోలీసు స్టేషన్ నుంచి ఓ ఉన్నతస్థాయి పోలీసు అధికారి వద్దకు పంచాయితీ వెళ్లినట్లు సమాచారం. గతంలో సదరు ఉద్యోగి వర్సిటీలోని ఓ విభాగంలో పనిచేస్తున్న సమయంలోనే పలు ఫిర్యాదులు అప్పటి ఉన్నతాధికారులకు వెళ్లాయి. గత ప్రభుత్వంలో అతడిని వెనకేసుకొచ్చారన్న విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా జీతాల అంశంపై బహిరంగ లేఖ రాసి తానింతే అంటూ ప్రస్తుత అధికారులకు ఓ స్థాయి హెచ్చరికలు చేశాడు. ప్రస్తుత అధికార వర్గాల్లో కొంతమంది.. ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడ్డారని చర్చ సాగుతోంది. ఆ ఉద్యోగి ప్రమోషన్ విషయంలో కూడా విమర్శలున్నాయి. ఆ మేరకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. అయినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటే ఆయన పలుకుబడి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. దీంతో అతడు మరింత పేట్రేగిపోతున్నాడన్న వాదనలు వర్సిటీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. విద్యార్థినులు, మహిళా ఉద్యోగుల అవసరాలను ఆసరాగా చేసుకుని వికృత చేష్టలకు పాల్పడినట్లు అనేకసార్లు ఫిర్యాదులు వెళ్లాయి. తాజాగా మహిళా ఉద్యోగి.. పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లడం చర్చనీయాంశమైంది.

వెలంకని ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తమిళనాడులో జరగనున్న వెలంకని ఆరోగ్య మాత ఉత్సవాలను పురస్కరించుకుని గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వెలంకని-లోకమాన్య తిలక్ ప్రత్యేక రైలు (01162) ఈ నెల 28న వెలంకనిలో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 4-20 గంటలకు లోకమాన్య తిలక్ టెర్మినల్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (01163) సెప్టెంబరు 7న మధ్యాహ్నం 1 గంటకు లోకమాన్యతిలక్ టెర్మినల్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 3 గంటలకు వెలంకనికి చేరుకుంటుందన్నారు. అలాగే సెప్టెంబరు 9న వెలంకని-లోకమాన్య తిలక్ ప్రత్యేక రైలు (01164) వెలంకనిలో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 4-20 గంటలకు లోకమాన్య తిలక్ టెర్మినల్‌కు చేరుకుంటుందన్నారు. ఈరైళ్లు థానే, కల్యాణ్, లోనావాలా, పూనా, డౌండ్, షోలాపూర్, కలబురగి, వాడి, యాదగిరి, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, కాట్పాడి, తిరువన్నమలై, విల్లుపురం, మయిలదుతుర్లై, నాగపట్టణం మీదుగా వెలంకనికి చేరుకుంటుందన్నారు.